

# సూర్య

నేటి దినపత్రిక

www.suryaa.com

కాకినాడ జిల్లా
కోనసీమ జిల్లా
తూర్పు గోదావరి జిల్లా
అల్లూరి సీతారామరాజు జిల్లా

ఆదివారం, 7 సెప్టెంబర్ 2025

8 పేజీలు


# బై..బై..గణేషా...

## అట్టాహాసంగా శ్రీ ఆదిత్య డెవలపర్స్ గణేష్ నిమజ్జనం

- తీన్మార్ డప్పులు, పిల్లలను పెద్దలను ఆకట్టుకునే వేషధారణలతో పెద్ద ఎత్తున బాల గణపతి ఊరేగింపు
- మేనేజింగ్ డైరెక్టర్ సతీష్, అతని మిత్రబృందం భక్తి పారవశ్యంతో నిమజ్జన యాత్ర
- మందుటెండను కూడా లెక్కచేయకుండా మహిళలు, పిల్లలు, పెద్దలు కేరింతలతో పురవీధుల్లో ఊరేగిస్తూ తీన్మార్...
- ఆఖరిరోజు గణపతికి పూజలు చేసిన చిత్రాడ సతీష్

ఉమ్మడి గోదావరి జిల్లాలో సూర్య బ్యూరో :


- మిగతా 5 లో..




## మహిళను బీసీ కార్పొరేషన్ చైర్మన్ చేసిన

# ఘనత సిఎం చంద్రబాబుదే !




- రాష్ట్ర బీసీ కార్పొరేషన్ చైర్మన్ అనంత కుమారి
- 1000 కోట్ల నిధులతో ఆదరణ పథకం
- కూటమి ప్రభుత్వం బీసీ పక్షపాతి
- కుల వృత్తుల వారికి బీసీ కార్పొరేషన్ నుంచి పనిముట్లు
- 26 జిల్లాల్లో బీసీ కార్పొరేషన్ కార్యాలయాలు
- జగన్ బీసీలకు చేసింది ఏమీ లేదు
- 34 కుల కార్పొరేషన్లలో 236 మంది డైరెక్టర్లను నియమించారు
- బీసీ కార్పొరేషన్ పునరుత్తేజంతో వెలగనుంది
- బీసీ వర్గాల చిన్న వ్యాపారులకు ఈ ఏడాది రూ.200 కోట్ల సబ్సిడీ రుణాలు
- 46,944 మందికి కుట్టు మిషన్ శిక్షణ

**ఉమ్మడిగోదావరిజిల్లాల సూర్యబ్యూరో :** 1000 కోట్ల నిధులతో ఆదరణ పథకాన్ని పునఃప్రారంభించి, కుల వృత్తుల వారికి పనిముట్లు అందిస్తామని రాష్ట్ర బిసి కార్పొరేషన్ చైర్ పర్సన్ రెడ్డి అనంత కుమారి తెలియజేశారు. శనివారం మధ్యాహ్నం రాష్ట్ర బిసి కార్పొరేషన్ చైర్ పర్సన్ రెడ్డి అనంత కుమారి స్థానిక ప్రగతి భవన్ లోని డిఆర్డిఏ సమావేశ హాలులో స్థానిక కాకినాడ సిటీ ఎమ్మెల్యే వనమాడి కొండబాబు, టిడిపి పొలిట్ బ్యూరో సభ్యులు రెడ్డి సుబ్రమణ్యం, రాష్ట్ర శెట్టిబలిజ కార్పొరేషన్ చైర్మన్ కుడుపూడి సత్తిబాబు, బిసి కార్పొరేషన్ జిల్లా విభాగం ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ ఏ.శ్రీనివాసరావు వివిధ బిసి కులాల సంక్షేమ, అభివృద్ధి కార్పొరేషన్ల డైరక్టర్లతో సమావేశం నిర్వహించారు. బిసి కార్పొరేషన్ ద్వారా వెనుకబడిన తరగతుల ప్రజల సంక్షేమం, ఆర్థిక ప్రగతి చేపట్టవలసిన ప్రణాళికలపై ఈ సమావేశంలో సమీక్షించి, అనంతరం ఆమె మీడియా ప్రతినిధులకు బిసి కార్పొరేషన్ ద్వారాఅమలుచేయనున్న కార్యాచరణలను వివరించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ రాష్ట్ర బిసి కార్పొరేషన్ 1974లో ప్రారంభమైందని, తొలి చైర్మన్‌గా కె.మల్లాడి స్వామి బాధ్యతలు స్వీకరించారన్నారు. ఇప్పటివరకూ 13మందిచైర్మన్లుగా కొనసాగగా, 14వ చైర్ పర్సన్‌గా మహిళనైన తనకు రాష్ట్ర ముఖ్యమంత్రి నారాచంద్రబాబు నాయుడు అవకాశంకల్పించారని ఆయనకుధన్యవాదాలు తెలియజేశారు. ప్రస్తుతం రాష్ట్రంలో 13 జిల్లాల్లో బిసి కార్పొషన్ కార్యాలయాలు పని చేస్తున్నాయని, త్వరలో 26 జిల్లాలన్నిటిలో కార్పొరేషన్ కార్యాలయాలు ఏర్పాటు చేస్తామని ఆమె తెలిపారు. గత ప్రభుత్వ హయాంలో బిసి కార్పొరేషన్ కమిటీని నియమించలేదని, కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన వెంటనే కార్పొరేషన్ పునరుద్ధరణకు ప్రత్యేక ప్రాధాన్యత ఇచ్చారన్నారు. 54 కుల కార్పొరేషన్ల ఏర్పాటు జరుగుతోందని, ఇప్పటికే 34 కుల కార్పొరేషన్లకు 236 మంది డైరక్టర్లను నియమించగా, ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లాలో 38 మందికి ఈ పదవులు లభించాయని, మిగిలిన కార్పొరేషన్ డైరక్టర్ల నియామకాలు త్వరలోనే జరుగుతాయని తెలిపారు. గత ప్రభుత్వ హయాంలో నిర్వీర్యం చేసిన బిసి కార్పొరేషన్ కు పునరుత్తేజం కల్పిస్తూ రాష్ట్ర ప్రభుత్వం 1000 కోట్లు నిధులు కేటాయించి కులవృత్తుల వారికి పనిముట్లు పంపిణీ చేసేందుకు ఆదరణ పథకాన్ని తిరిగి ప్రారంభిస్తోందని తెలిపారు. బిసి వర్గాలకు చెందిన చిన్న వ్యాపారులకు ఈ యేడాది 200 కోట్లు సబ్సిడీ రుణాలు కల్పించనున్నామని, పేద బిసి విద్యార్థులకు ఉపకారవేతనాలు, విదేశీ విద్యా రుణాలు కల్పిస్తామని తెలియజేశారు. బిసి కార్పొరేషన్ ద్వారా ఇప్పటివరకూ 46,944 మందికి కుట్టు మిషన్ శిక్షణ కల్పించామని, త్వరలో శిక్షణ పొందిన వారికి ఉచితంగా


- తరువాయి 2లో..


## ఎరువులు బ్లాక్ మార్కెట్‌పై 'అన్నదాత పోరు' కార్యక్రమాన్ని

# విజయవంతం చేయండి

**– వైసిపి జిల్లా అధ్యక్షులు దాడిశెట్టి రాజా**



**కాకినాడ,మేజర్‌న్యూస్ :** ఈ నెల తొమ్మిదో తేదీన పెద్దాపురం ఆర్డీవో కార్యాలయం దగ్గర జరగబోవు ఎరువులు బ్లాక్ మార్కెట్‌పై అన్నదాత పోరు కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని కాకినాడలో వైసీపీ జిల్లా అధ్యక్షులు దాడిశెట్టి రాజా, మాజీ మంత్రివర్యులు తోట నరసింహం, మాజీ ఎంపీ వంగా గీతా, మాజీ ఎమ్మెల్యే ద్వారంపూడి చంద్రశేఖర్‌రెడ్డి, పెద్దాపురం వైసిపి నియోజకవర్గ ఇన్చార్జ్ దవులూరి దొరబాబు, వైసిపి కోఆర్డినేటర్ ముద్రగడ గిరిబాబు పాల్గొన్నారు.

## ప్రజలు కోరిన చోట

# పార్కులు అభివృద్ధి చేస్తాం

- నగర ప్రజలందరినీ కంబాల చెరువు పార్కుకు రమ్మనడం సరైన విధానం కాదు
- ఇప్పటికే 30 పార్కుల అభివృద్ధి సుందరీకరణ జరుగుతోంది
- తమ ప్రాంతంలో ఉన్న పార్కులను కూడా అభివృద్ధి చేయాలని ప్రజలు కోరుతున్నారు
- ఎమ్మెల్యే ఆదిరెడ్డి శ్రీనివాస్



**రాజమహేంద్రవరం, మేజర్‌న్యూస్ :** కంబాల చెరువు పార్కు అభివృద్ధి, సుందరీకరణ చేశామని చెప్పి నగర ప్రజలందరినీకంబాల చెరువు పార్కుకు రమ్మనడం సరైనవిధానం కాదని, అందుకే నగరంలో ప్రజలు కోరినచోట పార్కులను అభివృద్ధి చేసి సుందర నందనవనంగా తీర్చిదిద్దడానికి కృషిచేస్తున్నామని రాజమండ్రి సిటీ ఎమ్మెల్యే ఆదిరెడ్డి శ్రీనివాస్ (వాసు) చెప్పారు. శనివారం స్థానిక 2వవార్డు వెంకట రామయ్య నగర్లోని సిటీ పుష్కర మల్టీ పర్పస్ స్పోర్ట్స్ కాంప్లెక్స్‌లో నిరంతర విద్యుత్ సరఫరా కోసం సుమారు రూ. 20లక్షల వ్యయంతో


- తరువాయి 2లో..

# వైద్య సేవల బలోపేతానికి కూటమి ప్రభుత్వం కృషి



**- ఎమ్మెల్యే ఆదిరెడ్డి శ్రీనివాస్**

**- ఏఎల్ఎస్ అంబులెన్స్ ప్రారంభం**

**రాజమహేంద్రవరం :** జిల్లాలో వైద్య సేవలను మరింత బలోపేతం చేసే దిశగా కీలకమైన చర్యలో భాగంగా, అత్యాధునిక సాంకేతికతతో కూడిన అడ్వాన్స్‌డ్ లైఫ్ సపోర్ట్ (ఏఎల్ఎస్) అంబులెన్స్‌ను రాజమండ్రి అర్బన్ కు కేటాయించడం జరిగిందని రాజమహేంద్రవరం సిటీ ఎమ్మెల్యే ఆదిరెడ్డి శ్రీనివాస్ (వాసు) పేర్కొన్నారు. ఈ అంబులెన్స్‌లో అత్యవసర వైద్య సేవలకు అవసరమైన అన్ని ఆధునిక పరికరాలు అందుబాటులో ఉన్నాయన్నారు. ఈ ఎఎల్ఎస్ అంబులెన్స్‌ను ఎమ్మెల్యే ఆదిరెడ్డి శ్రీనివాస్ ప్రారంభించి స్వయంగా పరిశీలించి, దానిలోని వైద్య పరికరాలు, సాంకేతిక సౌకర్యాల గురించి వివరంగా తెలుసుకున్నారు. అనంతరం ఆయన మాట్లాడుతూ ఈ కొత్త ఎఎల్ఎస్ అంబులెన్స్, తూర్పుగోదావరి జిల్లా ప్రజలకు అత్యవసర వైద్య సేవలను సకాలంలో, సమర్థవంతంగా అందించడంలో కీలక పాత్ర పోషిస్తుందని పేర్కొన్నారు. కూటమి ప్రభుత్వం, భవ్య హెల్త్ కేర్ సర్వీసెస్ (పబ్లిక్-ప్రైవేట్ పార్టనర్‌షిప్ - పీపీపీ) ఆధ్వర్యంలో జిల్లాలో వైద్య సేవలను మరింత మెరుగుపరిచేందుకు కట్టుబడి ఉందని, ఈ అంబులెన్స్ కేటాయింపు ఆ నిబద్ధతకు ఒక స్పష్టమైన నిదర్శనమని ఆయన అన్నారు. ఈ ఎఎల్ఎస్ అంబులెన్స్‌లో అత్యవసర సమయంలో రోగుల జీవన రక్షణకు అవసరమైన ఆక్సిజన్ సిలిండర్లు, వెంటిలేటర్లు, డిఫిబ్రిలేటర్లు, ఇంజక్షన్లు, మందులు, ఇతర అత్యాధునిక వైద్య పరికరాలు అందుబాటులో ఉన్నాయని ఆయన తెలిపారు. ఈ సౌకర్యాలు రోగులను ఆసుపత్రికి తరలించే సమయంలో అత్యవసర వైద్య సేవలను అందించడంలో సహాయపడతాయని ఆయన వివరించారు. అంతేకాకుండా, రానున్న నెల రోజుల్లో జిల్లాకు మరో ఎనిమిది కొత్త అంబులెన్సులను కేటాయించేందుకు కూటమి ప్రభుత్వం ప్రణాళికలు రూపొందిస్తోందని వెల్లడించారు. ఈ అంబులెన్సుల ద్వారా జిల్లాలోని గ్రామీణ, పట్టణ ప్రాంతాల్లోని ప్రజలకు సకాలంలో వైద్య సేవలు అందించడం సాధ్యమవుతుందని, ఇది జిల్లా వైద్య వ్యవస్థలో ఒక ముఖ్యమైన ముందడుగు అని ఆయన పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ నాయకులు, అర్బన్ హెల్త్ సెంటర్ల చైర్మన్లు, అంబులెన్స్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## లైన్స్ ఆధ్వర్యంలో గురువులకు సన్మానం

**సామర్లకోట,మేజర్‌న్యూస్ :** ఉపాధ్యాయ దినోత్సవ సందర్భంగా లైన్స్ క్లబ్ ఆధ్వర్యంలో విద్యారంగంలో ప్రతిభ కనబరిచిన ఉపాధ్యాయులకు ఘన సన్మానం నిర్వహించారు. ఈ సందర్భంగా స్థానిక నీలమ్మ చెరువు గట్టు వద్దగల లైన్స్ క్లబ్ భవనము నందు లైన్స్ లో అధ్యక్షులు అమలకంటి శ్రీనివాసరావు అధ్యక్షతన నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా కాకినాడ కైట్ ఉమెన్స్ ఇంజనీరింగ్ కాలేజ్ వైస్ ప్రిన్సిపల్ నున్న గోపి ముఖ్య అతిథులుగా లైన్స్ క్లబ్ అధ్యక్షులు ఈగల ఈశ్వర కుమార్ ఉమామహేశ్వరరావు మరొక ముఖ్య అతిథిగా డిప్యూటీ ఎడ్యుకేషన్ ఆఫీసర్ ప్రతి రామ లక్ష్మణ మూర్తి హాజరు అయ్యారు. ఈ సందర్భంగా కైట్ ఉమెన్స్ ఇంజనీరింగ్ కాలేజ్ వైస్ ప్రిన్సిపల్ నున్న గోపి మాట్లాడుతూ విద్యార్థులకు క్రమశిక్షణతో కూడిన విద్య అందాలంటే అది ఒక్క ఉపాధ్యాయులు ద్వారానే సాధ్యం అవుతుందని అన్నారు. ప్రతి ఒక్కరూ మాజీ రాష్ట్రపతి సర్వేపల్లి రాధాకృష్ణను ఆదర్శంగా తీసుకొని ఉపాధ్యాయులందరూ విద్యాబోధన చేయాలని అన్నారు. అనంతరం వివిధ పాఠశాలలో విద్యా బోధన చేసి ప్రత్యేకత పొందిన పెదపాటి వెంకన్న దొర, దేవగుప్తపు సుబ్బారావు, ఎర్రమాటి సూర్య వందన, పడిమి మంగాదేవి, బట్టర వెంకటలక్ష్మి తదితరులకు లైన్స్ క్లబ్ తరఫున దుస్సాలువాళ్ళు కప్పి ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో లైన్స్ క్లబ్ మాజీ అధ్యక్షులు చిత్తూరి రాజా, లైన్స్ క్లబ్ అధ్యక్షులు అమలకంటి శ్రీనివాసరావు, కోశాధికారి గిదుతూరి శ్రీనివాసరావు, కార్యదర్శి బడుగు బాబి, లైన్స్ క్లబ్ సభ్యులు మాజీ కృష్ణ, మేక శ్రీనివాసరావు, భాస్కర్ రెడ్డి, సేపేని సురేష్, కాపుగంటి పైడి రత్నం, విద్యా వికాస్, శివ తదితరులు పాల్గొన్నారు.

## మంత్రి కందుల దుర్గేష్‌ను కలిసిన పలువురు కార్పొరేషన్ బోర్డు డైరెక్టర్లు

**పెరవలి,మేజర్‌న్యూస్ :** కూటమి ప్రభుత్వం చేస్తున్న అభివృద్ధి, సంక్షేమ పథకాలను బలంగా ప్రజల్లోకి తీసుకెళ్లాలని ఇటీవల నిడదవోలు నియోజకవర్గం నుండి నామినేటెడ్ పోస్టులకు నియమితులైన పలువురు డైరెక్టర్లకు మంత్రి కందుల దుర్గేష్ సూచించారు. సెప్టెంబర్ ఆరో తేదీ శనివారం నిడదవోలు క్యాంప్ ఆఫీస్ లో మంత్రి కందుల దుర్గేష్ ను ఆంధ్రప్రదేశ్ నాటక అకాడమీ డైరెక్టర్ వెలగన దుర్గ అనంతలక్ష్మీ, మైనారిటీ ఫైనాన్స్ కార్పొరేషన్ డైరెక్టర్ షేక్ ముంతాజ్ బేగం, అగ్రికల్చరల్ మిషన్ డైరెక్టర్ కోరశిఖ చంద్రమౌళిలు కలిశారు.టీడీపీలో క్రియాశీలకంగా ఉండి కూటమి విజయానికి దోహదపడి పదవులు వరించిన వారిని మంత్రి దుర్గేష్ అభినందించి హృదయపూర్వక శుభాకాంక్షలు తెలిపారు. కూటమి ప్రభుత్వ విజయాలను ప్రజల్లోకి తీసుకెళ్లాలని పిలుపునిచ్చారు. పదవీలో ఉన్నంత కాలం కళాకారుల సంక్షేమానికి, మైనార్టీ కార్పొరేషన్ ద్వారా మైనార్టీల సంక్షేమానికి, రైతుల సంక్షేమానికి కృషి చేయాలని మంత్రి కందుల దుర్గేష్ ఆయా డైరెక్టర్లకు సూచించారు. ఈ సందర్భంగా వారు మంత్రి దుర్గేష్ ను ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో నిడదవోలు పట్టణ టీడీపీ అధ్యక్షులు కొమ్మిన వెంకటేశ్వరరావు, టీడీపీ సెక్రటరీ తిరుపతి సత్యనారాయణ, కూటమి నాయకులు పాల్గొన్నారు.

# ట్రిబుల్ ఐటీ కోర్స్ పూర్తి చేసిన విద్యార్థులకు ధ్రువపత్రాలు అందించాలి

**- పిడిఎస్‌యు డిమాండ్- ఎంపీ హరీష్‌కు వినతి**

అమలాపురం, మేజర్ న్యూస్ : ప్రభుత్వ విద్యా సంస్థ రాజీవ్ గాంధీ యూనివర్సిటీ ఆఫ్ నాలెడ్జ్ అండ్ టెక్నాలజీ నూజివీడు ట్రిబుల్ ఐటీ లో ఇంజనీరింగ్ కోర్సు పూర్తి చేసిన విద్యార్థులకు ప్రభుత్వం ఫీజులు చెల్లించి ధ్రువపత్రాలు తక్షణం అందించాలని కోరుతూ ప్రగతిశీల ప్రజాస్వామ్య విద్యార్థి సంఘం పి డి ఎస్ యు ఆధ్వర్యంలో శనివారం అమలాపురం పార్లమెంటు సభ్యులు గంటి హరీష్ బాలయోగిని కలిసి వినతి పత్రం అందించారు. ఈ సందర్భంగా పిడిఎస్‌యు రాష్ట్ర ఉపాధ్యక్షులు రేవు తిరుపతిరావు ఎంపీ హరీష్‌తో మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం పెండింగ్లో ఉన్న ఫీజు రీయింబర్స్మెంట్ వెంటనే విడుదల చేయకపోవడం వలన కోర్సు పూర్తి చేసి నాలుగు నెలలు కావస్తున్నా ఇప్పటివరకు విద్యార్థులకు ధ్రువపత్రాలు అందించకుండా రెండు లక్షల 25 వేల రూపాయలు ఫీజు కడితేనే ధ్రువపత్రాలు అందిస్తామని ట్రిబుల్ ఐటీ యాజమాన్యాలు పేద విద్యార్థులను వేధించడం అన్యాయమని ఎంపీ హరీష్ కు వివరించి ఆవేదన వ్యక్తం చేశారు. ఆర్థిక స్తోమత లేక లక్షలాది రూపాయలు ట్రిబుల్ ఐటీ యాజమాన్యానికి చెల్లించలేక విద్యార్థులు తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నారని ధ్రువపత్రాలు లేకపోవడంతో పై చదువులకు ఉద్యోగాలకు వెళ్లే అవకాశాలు కోల్పోతున్నారని హరీష్ బాలయోగికి తెలిపారు. ప్రభుత్వ విద్యాసంస్థల్లో పేద విద్యార్థులను ఫీజులు కట్టాలని వేధించడం దారుణమని అన్నారు. అమలాపురం పార్లమెంట్ నియోజకవర్గంలో ట్రిబుల్ ఐటీలో చదివి కోర్సు పూర్తి చేసిన దాదాపు



200 మంది విద్యార్థులు ఈ ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని కావున వెంటనే రాష్ట్ర ప్రభుత్వం పెండింగ్‌లో ఉన్న ఫీజు రియంబర్స్మెంట్ విడుదల చేసి కోర్సు పూర్తి చేసిన విద్యార్థులకు ఎలాంటి ఫీజులు వసూలు చేయకుండా ధ్రవపత్రాలు అందించి వారి ఉజ్వల భవిష్యత్తుకు ఉపయోగపడేలా చర్యలు తీసుకోవాలని ఎంపీ హరీష్ ను కోరారు. ఎంపీ హరీష్ బాలయోగి స్పందిస్తూ కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల దృష్టికి విద్యార్థుల ఇబ్బందులను తీసుకువెళ్లి ధ్రవపత్రాలు వెంటనే అందించేలా కృషి చేస్తానని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో ట్రిబుల్ ఐటీ విద్యార్థులు ఏ.సునీత, బి.వర్మ తదితరులు పాల్గొన్నారు.

# మహిళను బీసీ కార్పొరేషన్ చైర్మన్ చేసిన ఘనత సిఎం చంద్రబాబుదే !

మొదటిపేజి తరువాయి

కుట్టు మిషన్లు అందించి ఉపాధి కల్పిస్తామన్నారు. స్థానిక సంస్థలలో బిసిలకు ఎన్టీఆర్ 24శాతంరిజర్వేషన్ కల్పించగా, చంద్రబాబు నాయుడు దానిని 34 శాతానికి పెంచారని, వైసీపీ ప్రభుత్వం మరల 24 శాతానికి కుదించే దారుణానికి పాల్పడిందన్నారు. కూటమి ప్రభుత్వం రిజర్వేషన్లను మరల పెంచేందుకు కృషి చేస్తోందన్నారు. కాకినాడ సిటీ ఎమ్మెల్యే వనమాడి వెంకటేశ్వరరావు మాట్లాడుతూ దేశానికి 1947లో స్వాతంత్ర్యం వస్తే, బిసి కులాల ప్రజలకు గౌరవంగా, గర్వంగా జీవించే స్వేచ్ఛ స్వర్గీయ నందమూరి తారకరామారావు ముఖ్యమంత్రి అయ్యాకే వచ్చిందన్నారు. అలాగే బిసిలకు ఆర్థిక స్వాతంత్ర్యం కల్పించిన ఘనత ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడుదే నన్నారు. వైసీపీ ప్రభుత్వం 5 ఏళ్ల పాటు బిసి కార్పొరేషన్ ను నిర్లక్ష్యం చేసి నిర్వీర్యం చేసిందని, కార్పొరేషన్ ద్వారా ఒక్కరికి కూడా రుణం అందించలేదన్నారు. వెయ్యి కోట్లు బడ్జెట్ కేటాయింపు ద్వారా కూటమి ప్రభుత్వం బిసి కార్పొరేషన్ ను తిరిగి బలోపేతం చేస్తోందన్నారు. టిడిపి పోలిట్ బ్యూరో సభ్యులు రెడ్డి సుబ్రమణ్యం కొత్త నియమితులైన వివిధ కార్పొరేషన్ల చైర్మన్లు, డైరెక్టర్లకు అభినందనలు తెలియజేసి, వెనుకబడిన తరగతుల ప్రజల ప్రగతికి రాష్ట్ర ప్రభుత్వం నిబద్ధతతో చేపట్టిన ఆశయాలు, లక్ష్యాలు, అలాగే బిసి కులాల ప్రజల ఆకాంక్షల కనుగుణంగా కృషిచేయాలని కోరారు. కార్యక్రమంలో శెట్టిబలిజ, రజక, తూర్పుకాపు, కొప్పుల వెలమ, గవర, పద్మశాలి, అగ్నికుల క్షత్రియ, గౌడ, యాదవ, నాయీబ్రాహ్మణ, శాలివాహన కార్పొరేషన్ల డైరక్టర్లు, బిసి సంక్షేమ సంఘాల ప్రతినిధులు పాల్గొన్నారు.

# ప్రజలు కోరిన చోట పార్కులు అభివృద్ధి చేస్తాం

మొదటిపేజి తరువాయి

ఏర్పాటు చేయనున్న ట్రాన్స్ఫార్మర్‌కు ఎమ్మెల్యే ఆదిరెడ్డి వాసుశంకుస్థాపన చేశారు.అనంతరం1వవార్డు నారాయణపురం పురం పార్కులో చేపట్టాల్సిన పనులను పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నిరంతర విద్యుత్ సరఫరా కోసం ఏర్పాటు చేస్తున్న ట్రాన్స్ ఫారం 15 రోజుల్లో పూర్తవుతుందని చెప్పారు. అలాగే నారాయణపురం పార్కు చాలా పెద్దదని దీనిలో పచ్చదనం చాలా బాగా నిర్వహిస్తున్నారని అన్నారు. నగరంలో ఏ అభివృద్ధి అయినా టీడీపీ పాలనలోనే జరిగిందని, ఇదంతా గత పుష్కరాలకు జరిగిన అభివృద్ధి అని, ఇప్పుడు మరలా పుష్కరాలు రాబోతున్నాయని అందుకే స్థానిక ప్రజల కోరిక మేరకు పార్కులను అభివృద్ధి చేయడానికి పనులు చేపడుతున్నామని ఆయన వివరించారు. ఈ నగరంలో కంబాలపార్కు మాదిరి ఏదో ఒక పార్కు అభివృద్ధి చేసి నగరంలోని ప్రజలందరినీ అక్కడికే రావాలనడం తమ విధానం కాదని ఆయన అన్నారు. ఆయా ప్రాంతాల ప్రజల కోరిక మేరకు ఇప్పటికే నగరంలోని 30 పార్కులను దశలవారీగా అభివృద్ధి చేస్తున్నామన్నారు. ఇంకా అనేక ప్రాంతాల్లో ఉన్న పార్కుల గురించి స్థానిక ప్రజలు చెబుతూ ఇది 400 మందికి ఉపయోగపడే పార్కు అని, దీనిని అభివృద్ధి చేయాలని కోరుతున్నారని వారి అభ్యర్థన పరిగణనలోకి తీసుకుని అభివృద్ధి, సుందరీకరణ చేయడానికి సన్నాహాలు చేస్తున్నామని ఎమ్మెల్యే ఆదిరెడ్డి శ్రీనివాస్ చెప్పారు. స్థానిక అవసరాలకు అనుగుణంగా నగర ప్రజలు ఏది కోరితే అది చేస్తామని ఆయన పునరుద్ఘాటించారు.ఎమ్మెల్యే వెంట పార్టీ నాయకులు, కార్యకర్తలు, ఆయా డివిజన్ల కమిటీ సభ్యులు, నగర పాలక సంస్థ అధికారులు తదితరులు ఉన్నారు.

## అన్నదాత పోరు పోస్టర్ లాంచ్ చేసిన దేవినేని అవినాష్, చిర్ల జగ్గిరెడ్డి

**రావులపాలెం,మేజర్‌న్యూస్ :** ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర మాజీ ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి ఆదేశాలు మేరకు రాష్ట్రంలో యూరియా కొరతపై మరియు ఎరువుల బ్లాక్ మార్కెట్ పై వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ తరఫున అన్నదాత పోరు కార్యక్రమం సెప్టెంబర్ 9వ తేదీన జరుగును. ఈ కార్యక్రమానికి సంబంధించి అన్నదాత పోరు పోస్టర్ ను ఎన్టీఆర్ జిల్లా అధ్యక్షులు దేవినేని అవినాష్ మరియు డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ కోనసీమ జిల్లా అధ్యక్షులు చిర్ల జగ్గిరెడ్డి ఈ కార్యక్రమంలో రాష్ట్ర రైతు విభాగం అధ్యక్షులు జిన్నూరి బాబి, అంబేద్కర్ కోనసీమ జిల్లా రైతు విభాగం అధ్యక్షులు జిన్నూరి వెంకటేశ్వరరావు, ఎన్టీఆర్ జిల్లా రైతు విభాగం అధ్యక్షులు ఏలూరి శివాజీ మరియు కొత్తపేట నియోజకవర్గ ముఖ్య నాయకులు, ప్రజా ప్రతినిధులు, కార్యకర్తలు సమక్షంలో ఆవిష్కరించారు.

# కేంద్ర ప్రవేశపెట్టిన జీఎస్టీ తగ్గింపు పేదలకు ఉపశమనం కలిగింది




– రాష్ట్ర బీజేపీ అధికార ప్రతినిధి నల్లా పవన్

**అమలాపురం, మేజర్ న్యూస్** : కేంద్ర ఆర్థిక శాఖ మంత్రి నిర్మలా సీతారామన్ ప్రవేశపెట్టిన జీఎస్టీ తగ్గింపు పేద, మధ్యతరగతి వర్గాల ప్రజలకు అనేక రకాలుగా ఉపశమనం కలిగిస్తుందని రాష్ట్ర బీజేపీ అధికార ప్రతినిధి నల్లా పవన్ అన్నారు. ఈ సందర్భంగా ఆయన శనివారం అమలాపురం జిల్లా పార్టీ కార్యాలయంలో మాట్లాడుతూ 2000 వ సంవత్సరంలో అప్పటి ప్రధాని వాజ్పేయి జీఎస్టీ అమల్లోకి తీసుకు వద్దామని అనేక రాష్ట్రాల ఆర్థిక మంత్రులతో కమిటీలు వేసి ఎట్టకేలకు 2017జూలై 1 నుంచి ప్రధాని నరేంద్ర మోడీ జీఎస్టీ ని అమల్లోకి తీసుకొచ్చారన్నారు. సర్దార్ వల్లభాయ్ పటేల్ భారత దేశాన్ని ఏకీకృత భారత దేశంగా చేయాలని ఎన్నో కలలుగన్నారని అందులో ఇది కూడా వర్తిస్తుందని అన్నారు. కేంద్ర మంత్రి నిర్మల సీతారామన్ ఈనెల 22 నుంచి అమలు అయ్యేలా వినూత్నంగా ఎక్కువ మొత్తంలో జీఎస్టీ తగ్గించేలా తగ్గింపు చేశారన్నారు. పిల్లల ఉజ్వల భవిష్యత్తు పొందాలంటే చదువుకోవాలని ఉద్దేశంతో వారి చదువుకి ఉపయోగపడే బుక్స్, పెన్స్, పెన్సిల్స్, రబ్బర్లు లాంటి స్టేషనరీ మీద జీరో పర్సెంట్ జీఎస్టీ చేశారన్నారు. ప్రతి వ్యక్తి కూడా ద్విచక్ర వాహనంపై ప్రయాణం చేయడం జరుగుతుందని, వాటి కొనుగోలుపై ప్రతి వాహనంపై 10,000 నుంచి 13,000 వరకు తగ్గించడం జరుగుతుందని, మహిళలు ఇంట్లో వాడే గృహోపకరణాలు అనగా ఫ్రిడ్జ్, వాషింగ్ మిషన్ లు, మిక్సీలు, గ్రైండర్ ల మీద భారీగా తగ్గించడం జరిగిందని, అలాగే ఆరోగ్యానికి సంబంధించిన క్యాన్సర్ లాంటి కొన్ని రకాల ప్రాణాంతకమైన జబ్బులకు వాడే మందులు మీద జీరో పర్సెంట్ ట్యాక్స్ తగ్గించడం జరిగిందని, కొన్ని మందుల మీద 12 శాతం నుంచి 5 శాతానికి పన్ను తగ్గించడం జరిగిందన్నారు. ఆరోగ్య భీమాకు సంబంధించిన పన్నులు కూడా జీరో కి చేయడం జరిగిందన్నారు. వ్యవసాయ పనిముట్లు మీద 18 నుంచి 5 శాతానికి పన్ను తగ్గించడం జరిగింది, పాలు, పన్నీరు మీద జీరో పర్సన్ టాక్స్ చేయడం జరిగింది అన్నారు. అలాగే ప్రతీ దాని మీద టాక్స్ తగ్గించి ఆత్మ నిర్భర భారత్ అనే దానిని తీసుకుని భారత్లో తయారైన వస్తువులే మన దేశం వాళ్లే కొనాలనే ఉద్దేశంతోనే తీసుకు రావడం జరిగిందని అన్నారు. ఇవన్నీ కూడా కేవలం ప్రకటన వరకే మాత్రమే పరిమితం కాదని సెప్టెంబర్ 22వ తారీకు నుంచి అమల్లోకి వస్తున్నాయని నిర్మల సీతారామన్ స్పష్టం చేశారని అన్నారు. సందర్భంగా నిర్మల సీతారామన్ కి, ప్రధాని నరేంద్ర మోడీకి ఆంధ్రప్రదేశ్ భారతీయ జనతా పార్టీ తరఫునుంచి ధన్యవాదాలు తెలియజేస్తున్నామన్నారు. పేదల కష్టాలు తెలిసిన వ్యక్తి ప్రధాని నరేంద్ర మోడీ అని అన్నారు. ఈ కార్యక్రమంలో పట్టణ బీజేపీ అధ్యక్షులు అయ్యల భాషా, పావులూరి వెంకట్, పట్టణ ప్రధాన కార్యదర్శి డి.వి.ఎస్. రాజు, బండి శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

# శ్యామల వెంకటరెడ్డి ఆశయాలను ముందుకు తీసుకెళ్దాం



**చింతూరు, మేజర్ న్యూస్** : చింతూరు మండల కేంద్రంలో ఉన్నటువంటి శ్యామల వెంకటరెడ్డి భవనంలో శ్యామల వెంకటరెడ్డి వర్ధంతి సందర్భంగా శ్యామల వెంకటరెడ్డి చిత్రపటానికి ఎంపిటిసి వేక రాజ్ కుమార్ పార్టీ సీనియర్ నాయకులు పల్లపు పెద్ద రాములు ఆయన చిత్రపటానికి పూలమాలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఎంపిటిసి వేక రాజ్ కుమార్ మాట్లాడుతూ దాదాపు 29 సంవత్సరాలు అవుతున్న కూడా శ్యామల వెంకట్ రెడ్డి అందరి ముందు ఉన్నట్టే అనిపిస్తుంది అన్నారు. నరహంతకుల హిట్ లిస్టులో ఉంటూనే, అత్యంత ధైర్య సాహసాలతో మన్యంలో ఎర్రజెండాను, పేదల ఉద్యమాన్ని సమున్నతంగా నిలబెట్టారని, ఆదివాసీల సమస్యలపై పోరాడారని ఆయన సేవలను గుర్తు చేసుకున్నారు. ఈ కార్యక్రమంలో సిపిఎం పార్టీ సీనియర్ నాయకులు ఎర్రంశెట్టి శ్రీనివాసరావు, నాయకులు పోడియం లక్ష్మణ్, కారం సుబ్బారావు. పి.సుబ్బారావు, కారం మనోజ్, తెప్పల లక్ష్మయ్య, నారాయణ తదితరులు పాల్గొన్నారు.

# యూరియా కొరత లేకుండా కూటమి ప్రభుత్వం చర్యలు



– మాజీ ఎమ్మెల్యే టిడిపి అధికార ప్రతినిధి ఎస్.వి.ఎస్.ఎన్.వర్మ

**పిఠాపురం,మేజర్న్యూస్** : రైతులకు యూరియా కొరత లేకుండా కూటమి ప్రభుత్వం అన్ని చర్యలు తీసుకుంటోందని టిడిపి రాష్ట్ర అధికార ప్రతినిధి మాజీ ఎమ్మెల్యే ఎస్.వి.ఎస్.ఎన్. వర్మ అన్నారు. స్థానిక టీడీపీ కార్యాలయంలో శనివారం పాత్రికేయుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్రంలో ఏ రైతుకు యూరియా ఇబ్బందులు లేకుండా సీఎం చంద్రబాబు ఎప్పటికప్పుడు పరిస్థితిని సమీక్షిస్తున్నారని, ప్రతి రైతుకు రెండు బస్తాలు చొప్పున ఎరువుల సరఫరా తోపాటు ప్రైవేట్ దుకాణాల్లోనూ ఎరువుల ఉండేలా చేస్తున్నామన్నారు. వైసీపీ క్షుద్ర రాజకీయాలకు పాల్పడుతూ లేని సమస్యలు ఉన్నట్టు చిత్రీకరించడమే పనిగా పెట్టుకుందని, గత ప్రభుత్వ హయాంలో రైతులు ధాన్యం బకాయిలు, యూరియా దొరకపోవడం కోసం ఎన్నిసార్లు రోడ్డు ఎక్కినా... ఏ రోజు పట్టించుకోలేదని, వర్షాలకు పంటలు మునిగి రైతులు రోడ్డున పడితే ఏ ఒక్క వైసీపీ ఎమ్మెల్యే, మంత్రి, సీఎం రైతులను పరామర్శించిన దాఖలాలు లేవన్నారు. కానీ కూటమి ప్రభుత్వంలో మాత్రం రైతులకు ధాన్యం బకాయిల సకాలంలో జమ చేస్తున్నామని, ఎరువులు, యూరియా కొరత లేకుండా, పెట్టుబడి సాయం అందిస్తున్నామన్నారు. ఈ సమావేశంలో పలువురు టీడీపీ నాయకులు పాల్గొన్నారు.

## ఆదిత్య యూనివర్సిటీ సివిల్ విభాగంలో అతిథి ఉపన్యాసం





**గండేపల్లి, మేజర్ న్యూస్** : గండేపల్లి మండలం సూరంపాలెం ఆదిత్య విశ్వవిద్యాలయం: సివిల్ ఇంజనీరింగ్ విభాగం నందు "స్మార్ట్ మెటీరియల్స్ అండ్ టెక్నాలజీస్ ఫర్ సస్టేనబుల్ కాంక్రీట్ కన్స్ట్రక్షన్" అనే అంశంపై అతిథి ఉపన్యాసాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథులుగా ఐసిఐ అధ్యక్షుడు డాక్టర్ వి.రామచంద్ర, ఐసిఐ వైస్ ప్రెసిడెంట్, డాక్టర్ ఆర్.నాగేంద్ర, ఐసిఐ సెక్రటరీ జనరల్, ఆర్. ఆర్.రాధాకృష్ణన్, చైర్మన్ ఐసిఐ కాకినాడ సెంటర్ డాక్టర్ బాదం సుందరరావు, అడపా శ్రీనివాస్, ఎర్.రవిశంకర్ మరియు ఎ.జి.బి. సురేష్ (గవర్నింగ్ కౌన్సిల్ సభ్యులు, ఐసిఐ, విభాగాధిపతులు బి. రామ్మోహన్ రెడ్డి మరియు ఎ.నాగసాయి ఉన్నారు. డాక్టర్ ఆర్.నాగేంద్ర మాట్లాడుతూ అల్ట్రా-హై-పెర్ఫార్మెన్స్ కాంక్రీట్, ఫైబర్ రీన్ఫోర్స్డ్ కాంక్రీట్, కాంక్రీటు యొక్క మన్నిక అంశాలు మరియు సంబంధిత పరీక్షా పద్ధతులు అంతర్దృష్టితో కూడిన ప్రసంగం ఇచ్చారు. విద్యార్థులు తమ తమ సందేహాలను నివృత్తి చేసుకున్నారు మరియు నిర్మాణంలో స్మార్ట్ మెటీరియల్స్ గురించి విలువైన జ్ఞానాన్ని పొందినట్లు విద్యార్థులు సంతృప్తి వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమాన్ని డాక్టర్ ఎస్.గోవిందరాజన్, ఎన్.అనుష, ఎ.జార్జ్ మరియు డి.నోయెల్ ఎ.జార్జ్ విజయవంతంగా సమన్వయం చేశారు.

# జిల్లాలో యూరియా అవసరానికి సరిపడా అందుబాటులో ఉంది

– ఇప్పటికే జిల్లాలో 2025 ఖరీఫ్ సీజన్లో 21 వేల మెట్రిక్ టన్నుల విక్రయాలు– కలెక్టర్ పి.ప్రశాంతి



**రాజమహేంద్రవరం, మేజర్ న్యూస్** : గత సంవత్సరం (2024) సెప్టెంబర్ చివరి నాటికి 19 వేల మెట్రిక్ టన్నుల యూరియా విక్రయాలు జరగగా, ఈ సంవత్సరం (2025) సెప్టెంబర్ 5వ తేదీ నాటికే 21 వేల మెట్రిక్ టన్నుల విక్రయాలు జరిగాయని, ఇది రైతులకు అనుకూలంగా ఉన్న సానుకూల పరిణామ మని జిల్లా కలెక్టర్ పి. ప్రశాంతి శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. జిల్లాలో ఖరీఫ్ సీజన్ అక్టోబర్ చివరి వరకు కొనసాగనుందని కలెక్టర్ వివరించారు. ఈ సీజన్ మొత్తానికి జిల్లా అవసరం దాదాపు 26,473 మెట్రిక్ టన్నులుగా ఉండగా, ఇప్పటివరకు 21 వేల మెట్రిక్ టన్నులు ఇప్పటికే రైతులకు పంపిణీ అయ్యాయి. మిగతా 5,525 మెట్రిక్ టన్నులు వినియోగం కోసం అవసరమని, రైతుల అవసరాలను దృష్టిలో ఉంచుకుని తగిన మోతాదులో స్టాక్ అందుబాటులో ఉంచుతున్నట్లు పేర్కొన్నారు. ప్రస్తుతం జిల్లాలో 1,667 మెట్రిక్ టన్నుల యూరియా అందుబాటులో ఉందని కలెక్టర్ వివరించారు. రైతులు ఎలాంటి ఆందోళన చెందవలసిన అవసరం లేదని, పంటల పెరుగుదలకు అంతరాయం లేకుండా సరఫరా కొనసాగుతోందని తెలిపారు. శనివారం ఒక్కరోజే 136 మెట్రిక్ టన్నుల యూరియా విక్రయాలు జరిగినట్లు కూడా పేర్కొన్నారు. అదే సమయంలో రబీ సీజన్ కోసం నిల్వ చేసుకుంటున్నారని కొన్ని ఆరోపణలు వినిపిస్తున్నాయని కలెక్టర్ స్పష్టం చేశారు. రాబోయే సీజన్ కోసం ప్రభుత్వం బఫర్ స్టాక్ ప్రతిపాదన పంపితే, యూరియా కొరత ఉందని కొంతమంది ప్రచారం చేసినా, అది పూర్తిగా అవాస్తవం అని తెలిపారు. రైతులకు అవసరమైన మేరకు ఎరువులు సరఫరా చేయడానికి జిల్లా యంత్రాంగం పూర్తిగా సిద్ధంగా ఉందని కలెక్టర్ పి.ప్రశాంతి భరోసా ఇచ్చారు. జిల్లాలోని 94 ప్యాక్ సొసైటీ లలో 2024 ఏప్రియల్ నుంచి సెప్టెంబర్ వరకు 11,086 మెట్రిక్ టన్నుల విక్రయాలు జరగగా, 2025 సెప్టెంబర్ (రోజు వరకు) 13,689 మెట్రిక్ టన్నుల విక్రయాలు జరగడం జరిగింది అని తెలిపారు. గత సీజన్ కంటే 2025 ఖరీఫ్ సీజన్లో ఇప్పటివరకు 2,602 మెట్రిక్ టన్నుల యూరియా అధికంగా అమ్మకాలు జరిగాయని తెలియచేశారు.

# అంగరంగ వైభవంగా గాంధీ సెంటర్ వినాయకుడు నిమజ్జనం

**రాజవొమ్మంగి, మేజర్ న్యూస్:** మండలంలోని గాంధీ సెంటర్ విఘ్నేశ్వర ఆలయం వద్ద ఏర్పాటు చేసిన మహాగణపతిని శనివారం అంగరంగ వైభవంగా గ్రామ పెద్దలు, ఆలయ కమిటీ సభ్యులు, తాపీ మేస్త్రిలు, రైతులు, వ్యాపారులు అన్ని రంగాల ప్రజలు గణేష్ శోభ యాత్రలో పాల్గొని గ్రామ శివారు ఒట్టి గడ్డ కాలువలో నిమజ్జనం చేయడం జరిగింది. 9 రోజులపాటు పూజలు అందుకున్న గణేశుడు స్థానిక గాంధీ సెంటర్ నుండి హై స్కూల్ రోడ్డు మీదగా అల్లూరి జంక్షన్, ఆర్ అండ బి గెస్ట్ హౌస్, వెంకటేశ్వర థియేటర్ మీదుగా శాంతినగర్, శ్రీరామ్ నగర్ సమీపంలో ఉన్న గంగమ్మ తల్లి ఒడిలోకి తనయుడు గణేశుడిని చేర్చడం జరిగింది. మండల టిడిపి అధ్యక్షులు గొల్లపూడి పెద్దిరాజు, ఆలయ కమిటీ సభ్యులు, గ్రామ పెద్దలు ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ కార్యక్రమంలోసాంప్రదాయ నృత్యాలతో సాగిన గణేష్ యాత్రలో పెద్దలు చిన్నలు, మహిళలు ఉల్లాసంగా పాల్గొన్నారు. స్థానిక శివాలయం పంతులు స్వామివారికి పూజలు నిర్వహించిభక్తులకు తీర్థ ప్రసాదాలు అందజేశారు.


## పెద్దాపురం పురపాలక సంఘం

ఆర్.ఓ.సి. నెం.: 745/2024-ఇ1 తేదీ : 06.09.2025

**ఇంజనీరింగ్ విభాగం**

**ఇ-ప్రొక్యూర్‌మెంట్ టెండర్ నోటీసు**

పెద్దాపురం పురపాలక సంఘ పరిధిలో 15వ ఆర్థిక సంఘ నిధులతో 3 పనులు మొత్తం రూ.83,87,317/-లతో ఇ-ప్రొక్యూర్‌మెంట్ ద్వారా టెండర్లు కోరడమైనది.

డాక్యుమెంట్ లభ్యత (ఆన్‌లైన్) :
ది. 08.09.2025 తేదీ సాయంత్రం 5.00 గం.ల నుండి

బిడ్ దాఖలు ముగింపు తేదీ :
ది. 22.09.2025 తేదీ సాయంత్రం 5.00 గం.ల వరకు.

ఇతర వివరములు : www.tender.apeprocurement.gov.in,
Phone No.s : 9849905811, 9849907062

సం./- కె. శ్రీకాంత్ రెడ్డి,
కమిషనర్,
పెద్దాపురం పురపాలక సంఘం

# పరీక్షల నిర్వహణకు కట్టుదిట్టమైన ఏర్పాట్లు చేయాలి



కాకినాడ, మేజర్‌న్యూస్ : జిల్లాలో ఫారెస్ట్ బీట్ ఆఫీసర్స్, అసిస్టెంట్ బీట్ ఆఫీసర్స్, ఫారెస్ట్ సెక్షన్ ఆఫీసర్స్ పరీక్షల నిర్వహణకు కట్టుదిట్టమైన ఏర్పాట్లు చేయాలని జిల్లా రెవెన్యూ అధికారి జె.వెంకటరావు అధికారులను ఆదేశించారు. ఆంధ్రప్రదేశ్ పబ్లిక్ సర్వీస్ కమిషన్ (ఏపీపీఎస్సీ) ఆధ్వర్యంలో ఈనెల 7న నిర్వహిస్తున్న ఫారెస్ట్ బీట్ ఆఫీసర్లు, అసిస్టెంట్ బీట్ ఆఫీసర్లు, ఫారెస్ట్ సెక్షన్ ఆఫీసర్లు పరీక్షల నిర్వహణపై శనివారం కాకినాడ కలెక్టరేట్‌లో డీఆర్వో వెంకటరావు..రెవెన్యూ, పోలీస్, వైద్య ఆరోగ్యశాఖ, ప్రజారవాణా, ట్రెజరీ, విద్యుత్తు తదితర శాఖల అధికారులతో సమన్వయ సమావేశాన్ని నిర్వహించారు. చీఫ్ సూపరింటెండెంట్ అధికారులు, లైజనింగ్ అధికారులు హాజరైన సమావేశంలో పరీక్షా కేంద్రాలు, స్ట్రాంగ్ రూమ్, రూట్ ఆఫీసర్లు, లైజనింగ్, చీఫ్ ఆఫీసర్లు నిర్వర్తించాల్సిన విధులు,144 సెక్షన్ అమలు,కంట్రోల్ రూమ్ ఏర్పాటు, స్టోరేజ్ పాయింట్ నుంచి పరీక్ష కేంద్రాలకు ప్రశ్నాపత్రాల తరలింపు, సమాధాన పత్రాలు స్ట్రాంగ్ రూమ్ తరలించడం వంటి అంశాలపై డీఆర్వో, ఎస్పీ డీఎస్పీ, ఏపీపీఎస్సీ సెక్షన్ అధికారులు సిబ్బందికి దిశా నిర్దేశనం చేశారు. ఈ పరీక్షలు సజావుగా నిర్వహించేందుకు కృషి చేయాలని కోరారు.ఈ సందర్భంగా డీఆర్వో వెంకటరావు మాట్లాడుతూ.. సెప్టెంబర్ 7న జరిగే ఫారెస్ట్ ఆఫీసర్లు రిక్రూట్మెంట్ కు సంబంధించి జిల్లాలో 18 వేల మంది అభ్యర్థులు కోసం 26 పరీక్షా కేంద్రాల్లో అన్ని ఏర్పాట్లు చేయడం జరిగిందన్నారు. ఫారెస్ట్ బీట్ ఆఫీసర్లు, అసిస్టెంట్ బీట్ ఆఫీసర్లు పరీక్ష ఉదయం 10 గంటల నుంచి మధ్యాహ్నం 12:30 నిమిషాల వరకు జరుగుతుందన్నారు. ఈ పరీక్షకు ఉదయం 8:30 నుంచి 9:30 నిమిషాలకు వరకు మాత్రమే అభ్యర్థులను పరీక్షా కేంద్రంలోకి అనుమతించబడుతుందన్నారు. అదేవిధంగా ఫారెస్ట్ సెక్షన్ ఆఫీసర్లు పరీక్ష మధ్యాహ్నం 3 గంటల నుంచి 5:30 వరకు జరుగుతుందన్నారు పరీక్షా కేంద్రాల పరిధిలో 144 సెక్షన్ పటిష్టంగా అమలు చేయాలన్నారు. దగ్గరలో ఉన్న జిరాక్స్ షాపులు అన్నిటిని మూసి వేయించాలని అధికారులకు సూచించారు. పరీక్షా కేంద్రాల్లో నిరంతరాయంగా విద్యుత్తు సరఫరా ఉండే విధంగా చర్యలు చేపట్టాలని సంబంధిత విద్యుత్ శాఖ అధికారులను ఆయన ఆదేశించారు. పరీక్ష కేంద్రాల వద్ద వైద్య శిబిరాలను ఏర్పాటు చేయాలని డిఎంహెచ్ఓ ను ఆదేశించారు. పరీక్షా కేంద్రాల్లోకి అభ్యర్థులతో పాటు ఎటువంటి ఎలక్ట్రానిక్ వస్తువులు అనుమతించడం జరగదని ఆయన స్పష్టం చేశారు. పరీక్షలు నిర్వహించే రోజున పరీక్ష కేంద్రాల రూట్ లో ప్రత్యేక బస్సులు ఏర్పాటు చేయాలని ఆర్టీసీ అధికారులను ఆదేశించారు. పరీక్ష ముగిసిన అనంతరం మెటీరియల్‌ను జిల్లా ఖజానా కార్యాలయంలో ఏర్పాటు చేసిన స్ట్రాంగ్ రూమ్‌కి తరలించడం జరుగుతుందని ఆయన తెలిపారు. సమావేశంలో ఎస్పీ డీఎస్పీ సత్యనారాయణ, డీఎంహెచ్ఓ డా.జె.నరసింహ నాయక్, జిల్లా ప్రజ రవాణా అధికారి ఎం.శ్రీనివాస రావు, ఏపీపీఎస్సీ సెక్షన్ అధికారులు జే.జయలక్ష్మి, జే.యశోద, ఆర్.సునీత, బి.విజయ నిర్మల ఇతర శాఖల అధికారులు, అన్ని మండలాల తహశీల్దార్లు, డిప్యూటీ తహశీల్దార్లు తదితరులు పాల్గొన్నారు.

# వేట్లపాలెం ఖుషి ఇంగ్లీష్ మీడియం పాఠశాలకు విద్యాసేవ అవార్డు



సామర్లకోట, మేజర్ న్యూస్ : సామర్లకోట మండలం వేట్లపాలెం గ్రామంలోని ఖుషి ఇంగ్లీష్ మీడియం పాఠశాలకు విద్యాసేవ అవార్డు లభించింది ఈ మేరకు ప్రజాహిత బ్రహ్మ కుమారి ఈశ్వరీయా విశ్వవిద్యాలయం తరపున కరస్పాండెంట్ రాణి ప్రసాద్ కు విద్యా సేవ అవార్డు బహుకరించారు. సామర్లకోటలో పెద్దాపురం ఆర్డీవో శ్రీ రమణి మున్సిపల్ కమిషనర్ శ్రీవిద్య చేతుల మీదుగా విద్యా సేవా అవార్డు అందజేశారు విద్యారంగంలో నిష్ణాతులైన విద్యావంతులను ప్రతి ఏటా బహుకరిస్తున్నట్లు ప్రజాహిత బ్రహ్మకుమారి విశ్వవిద్యాలయ సామర్లకోట నిర్వాహకులు బి.కే. రజిని తెలిపారు ఈ కార్యక్రమంలో విశ్వవిద్యాలయ గురు శ్రేష్ఠ జి.రాజు మాస్టారు, సామర్లకోట మున్సిపాలిటీ హెడ్ మాస్టారులు తోటకూర సాయి రామకృష్ణ యు.సత్యనారాయణ, క్రాంతి స్కూల్ కరెస్పాండంట్ నారాయణరావు, విశ్వవిద్యాలయ ప్రతినిధులు పాల్గొన్నారు. అవార్డు గ్రహీత వేట్లపాలెం ఖుషి పాఠశాల కరస్పాండెంట్ రాణి ప్రసాద్ మాట్లాడుతూ తమ విద్యా సంస్థ ప్రారంభించిన కొంతకాలానికి ఈ అవార్డు రావడం ఆనందంగా ఉందని అన్నారు. విద్యారంగంలో విప్లవాత్మక మార్పులు తీసుకొచ్చి ఇంగ్లీష్ మీడియంలో క్రమశిక్షణ నైతిక విలువలతో కూడిన విద్యను అందిస్తున్నట్లు తెలిపారు.

# బడుగు బలహీన వర్గాల అభివృద్దే కూటమి ప్రభుత్వం లక్ష్యం



**– బీసీ కోఆపరేటివ్ ఫైనాన్స్ కార్పొరేషన్ చైర్మన్ రెడ్డి అనంత కుమారి సుబ్రహ్మణ్యం**

కాకినాడ, మేజర్ న్యూస్ : బడుగు బలహీన వర్గాల అభివృద్దే కూటమి ప్రభుత్వం లక్ష్యమని, బీసీ కులాల అభివృద్ధికి కూటమి ప్రభుత్వం కృషి చేయడం జరుగుతుందని ఆంధ్రప్రదేశ్ బీసీ కోపరేటివ్ ఫైనాన్స్ కార్పొరేషన్ చైర్మన్ రెడ్డి అనంత కుమారి సుబ్రహ్మణ్యం పేర్కొన్నారు. కాకినాడ నగర పర్యటంలో భాగంగా కాకినాడకి విచ్చేసిన శ్రీమతి రెడ్డి అనంత కుమారి గారికి శాసనసభ్యులు వనమాడి కొండబాబు తన క్యాంపు కార్యాలయం నందు సాలువ పుష్పగుచ్ఛంతో స్వాగతం పలికారు. అనంతరం జగన్నాధపురం 18 వ డివిజన్ నందు నిర్వహిస్తున్న మహిళల ఉచిత కుట్టు మిషన్ శిబిరాన్ని సందర్శించి శిక్షణ పొందుతున్న స్థానిక మహిళలతో సమావేశమై వారి కుట్టిన వస్త్రాలను పరిశీలించారు.ఈ సందర్భంగా రెడ్డి అనంత కుమారి సుబ్రహ్మణ్యం మాట్లాడుతూ బడుగు బలహీన వర్గాల అభివృద్దే కూటమి ప్రభుత్వం లక్ష్యమని, బీసీ కులాల అభివృద్ధికి కూటమి ప్రభుత్వం కృషి చేయడం జరుగుతుందని, వెనకబడిన వర్గాల మహిళల ఆర్థిక అభివృద్ధికి కుట్టు మిషన్ శిక్షణ తరగతులు నిర్వహించి వారికి ఉచితంగా కుట్టు మిషన్లు అందించి వారి కుటుంబ ఆర్థిక ఎదుగుదలకు తోడ్పాటు అందించడం జరుగుతుందని, స్వయంసేవక సంఘాలకు రుణాలు మరియు బీసీ కార్పొరేషన్ ద్వారా సబ్సిడీ రుణాల అందించడం జరుగుతుందని, గత తెలుగుదేశం ప్రభుత్వ హయాంలో బీసీ వర్గాలకు ఆదరణ ద్వారా కులవృత్తి పరికరాలు అందించి వారి ఆర్థిక తోడ్పాటుకు కృషి చేయడం జరిగిందని పేర్కొన్నారు.ఈ సందర్భంగా శాసనసభ్యులు వనమాడి కొండబాబు మాట్లాడుతూ గత వైసిపి ప్రభుత్వం బీసీ కార్పొరేషన్ నిర్వీరం చేసి బీసీ కార్పొరేషన్ నిధులను దారి మళ్లించి వెనుకబడిన బీసీ వర్గాలను మోసగించారని, నేడు కూటమి ప్రభుత్వం బడ్జెట్లో బీసీ వర్గాలకు అధిక నిధులు కేటాయించి, బీసీ కులాలను అన్ని విధాలుగా ఆదుకోవడం జరుగుతుందని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో నగర అధ్యక్షులు మల్లిపూడి వీరు, బొడ్డు శివాజీ, నులుకుర్తి వెంకటేశ్వరరావు, మందాల గంగ సూర్యనారాయణ, కోపనాతి నాగ కుమారి, తుమ్మల సునీత, రిక్కా లక్ష్మి, వడిసెల దాలమ్మ, ఖండివిల్లి సుశీలమ్మ, కొల్లు కుమారి, బత్తిన ఉమా, దేవు జయలక్ష్మి, ముత్యాల రాణి, బుంగ సూకాలమ్మ, కారంపూడి స్వాతి, బుర్రా అప్పల నరసమ్మ, కుసుమ కుమారి, దబ్బీరు జగదాంబ, కంటిపూడి సీతామహాలక్ష్మి, పట్నాల రాఘవమ్మ, పల్లా లక్ష్మి, గూడాల సత్య దేవి, కోడూరి నీలిమ తదితరులు పాల్గొన్నారు.

## పరిశుభ్రతను ప్రోత్సహించే దిశగా స్వచ్ఛ సర్వేక్షణ అవార్డులను ప్రధానం

**– కలెక్టర్ ఆర్ మహేష్ కుమార్**



అమలాపురం, మేజర్ న్యూస్ : పరిశుభ్రతను ప్రోత్సహించే దిశగా స్వచ్ఛ సర్వేక్షణ అవార్డులను ప్రధానం చేయడానికి సన్నద్ధమైందని జిల్లా కలెక్టర్ ఆర్.మహేష్ కుమార్ వెల్లడించారు. శనివారం స్థానిక కలెక్టరేట్ కాన్ఫరెన్స్ హాలు నందు జిల్లా కలెక్టర్ స్వచ్ఛ సర్వేక్షన్ అవార్డుల విధి విధానాలపై సమీక్ష సమావేశం నిర్వహించారు. దేశంలో పరిశుభ్రతను ప్రోత్సహించేందుకు రాష్ట్ర ప్రభుత్వం ఏర్పాటుచేసిన స్వచ్ఛ సర్వేక్షన్ అవార్డుల ఎంపిక ప్రక్రియను జిల్లా అధికారులు స్వయం పరిశీలన చేసి పారదర్శకంగా వేగవంతం చేయాలని మరియు అన్ని విభాగాలలో ఉత్తమ అవార్డులు ఎంపిక జరగాలన్నారు. జిల్లాలోని ఉత్తమ ప్రభుత్వ కార్యాలయాలు, పురపాలక సంఘాలు, మున్సిపల్ వార్డులు గ్రామపంచాయతీలు, అంగన్వాడి సెంటర్లు, బస్టాండ్‌లు, ఆసుపత్రులు, పాఠశాలలు, రైతు బజార్ల నుండి ఉత్తమమైన వాటిని మాత్రమే అవార్డులకు ఎంపిక చేయాలని, దానికి అనుగుణంగా అవార్డులు ఎంపిక పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో జిల్లా గ్రామపంచాయతీ అధికారి డి.శాంతిలక్ష్మీ, ఆర్డబ్ల్యూఎస్ ఎస్ఇ సి.హెచ్.ఎన్.వి. కృష్ణారెడ్డి, డీఎల్‌డిఓ లు అమలాపురం, రామచంద్రపురం, కొత్తపేట జె.వేణుగోపాల్, వి.విజయలక్ష్మి, ఎస్.ఎన్.రాజేశ్వరరావు, మున్సిపల్ కమీషనర్లు అమలాపురం, రామచంద్రాపురం, మండపేట వి.నిర్మల్ కుమార్, జి.శ్రీకాంత్, టి.వి.రంగారావు తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా వినాయకుని నిమజ్జోత్సవం



ఆత్రేయపురం, మేజర్ న్యూస్ : మండలంలోని గ్రామాల్లో వినాయక నిమజ్జోత్సవాలు అత్యంత వైభవంగా జరిగాయి గణపతి పప్పా మోరియా అంటూ బ్యాండ్ మేళ తాళాలతో ఊరేగించి గోదావరి నది కాలువలలో వినాయకుని ప్రతిమలను నిమజ్జనం చేశారు. సందర్భంగా నిర్వహించిన వివిధ సాంస్కృతిక కార్యక్రమాలు అలరించాయి. ఆత్రేయపురం, ఉచ్చిలి, వాడపల్లి, ర్యాలీ, అంకపాలెం, వెలిచేరు, వసంతవాడ తదితర గ్రామాలలో జరిగిన ఈ ఉత్సవ వేడుకలలో వేలాదిమంది భక్తులు పాల్గొని తన్మయత్వం పొందారు. ర్యాలీ వెంకటేశ్వర నగర్‌లో వినాయకుని లడ్డు 40,500 కు పాడుకుని ఒక భక్తుడు వేలం దక్కించుకున్నాడు. అలాగే తాడిపూడి గ్రామంలో వినాయకుని లడ్డూను పేరిచర్ల శ్రీరామరాజు 29 వేలకు పాట దక్కించుకున్నారు. ఆత్రేయపురం పలపవీధిలో వినాయకుని నిమజ్జోత్సవం అద్యంతం కడు రమణీయంగా జరిగింది. యువకులు, పెద్దలు, మహిళలు అధిక సంఖ్యలో పాల్గొని ఉత్సవాన్ని తిలకించి మంత్రముగ్ధులయ్యారు.

## వాట్సప్ గవర్నెన్స్‌పై అందరూ అవగాహన కలిగి ఉండాలి

**– ఎమ్మెల్యే రాజప్ప**



పెద్దాపురం, మేజర్‌న్యూస్ : వాట్సప్ గవర్నెన్స్ పై ప్రతీ ఒక్కరూ అవగాహన కలిగి ఉండాలని శాసనసభ్యులు నిమ్మకాయల చినరాజప్ప అన్నారు. శనివారం పెద్దాపురం పురపాలక సంఘ పరిధిలో మున్సిపల్ కమీషనర్ కె.శ్రీకాంత్‌రెడ్డి ఆధ్వర్యంలో వాట్సప్ గవర్నెన్స్‌పై అవగాహన ర్యాలీ స్థానిక పాశిల వీధిలో నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ఎమ్మెల్యే చినరాజప్ప, మున్సిపల్ మాజీ ఛైర్మన్ రాజా సూరిబాబురాజులు పాల్గొన్నారు. ఎమ్మెల్యే రాజప్ప మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ప్రజల చేతులలో అన్ని రకాల సేవలను అందించే ప్రయత్నంలో భాగంగానే వాట్సప్ గవర్నెన్స్ ప్రవేశపెట్టిందని, దీనిని ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని ఆయన తెలిపారు. అలాగే ప్రజలలో పూర్తిస్థాయిలో అవగాహన కల్పించవలసిన బాధ్యత స్థానిక అధికారులపై ఉందని ఆ విధంగా చర్యలు తీసుకోవలసినదిగా సూచించారు. ఈ కార్యక్రమంలో మెప్మా సిఎంఎం జి.భ్రమరాంబ, సిఓలు శ్రీదేవి, నర్గీస్, కూటమి నాయకులు, మున్సిపల్ అధికారులు, మున్సిపల్ సిబ్బంది, భారీ ఎత్తున మహిళలు, తదితరులు పాల్గొన్నారు.

# బై..బై..గణేషా...





అట్టాహాసంగా శ్రీ ఆదిత్య డెవలపర్స్ గణేష్ నిమజ్జనం

**ఉమ్మడి గోదావరి జిల్లాలో సూర్య బ్యూరో :** కాకినాడ స్మార్ట్ సిటీ పరిధిలో ఎందరికో ఇంటి స్థలాలు, ఇంటి నిర్మాణ కోరికలు తీర్చిన శ్రీ ఆదిత్య డెవలపర్స్ ఆధ్వర్యంలో హెడ్ ఆఫీస్‌లో ఏర్పాటుచేసిన బాల గణపతి విగ్రహానికి నవరాత్రులు తొమ్మిది రోజులు అంగరంగ వైభవంగా నిత్య పూజలతో స్వామివారికి నైవేద్యాలతో ప్రతిరోజు వేద పండితుల మంత్రోఛ్చారణలతో, అభిషేకాదులతో పూజలు ఘనంగా నిర్వహించి, సాంస్కృతిక కార్యక్రమాలతో ఒక పండగ వాతావరణం తలపించే విధంగా ఏర్పాట్లు చేశారు. అలాగే ఆఖరి రోజు సుమారు 200 మంది భక్తులకు మహాప్రసాదం పులిహోర, బిర్యాని ఏర్పాటు చేశారు. విగ్రహం నిమజ్జనం ఆఖరిరోజు శ్రీ ఆదిత్య డెవలపర్స్ అధినేత చిత్రాడ సతీష్ గణపతికి పూజలు చేయగా అనంతరం స్వామివారిని బోలో గణేష్ మహారాజ్ కి జై అంటూ శ్రీ ఆదిత్య డెవలపర్స్ సిబ్బంది, అభిమానులు పెద్ద ఎత్తున తెలుగు సాంప్రదాయం ఉట్టి పడేటట్లుగా తెల్లని దుస్తులు ధరించి పంచెకట్టులో రాగా, మహిళలు కూడా తగ్గేదేలే అనే విధంగా వారు కూడా సంప్రదాయ దుస్తులు ధరించి చీర కట్టులో ముస్తాబయ్యారు. అంగరం వైభవంగా నాగమల్లి తోట జంక్షన్, ఆర్టీవో



ఆఫీస్ జంక్షన్, వలసపాకల జంక్షన్, వాకలపూడి సినిమా హాల్ మీదగా గణపతిని ఊరేగిస్తూ తీన్మార్ డప్పులతో పిల్లలు, పెద్దలు కేరింతలు కొడుతూ, బాణాసంచా కాల్చి కోరమండల్ రోడ్డు మీదుగా ఎన్టీఆర్ బీచ్‌కి వెళ్లి సాగర తీరంలో బై బై గణేషా అంటూ జై జైలు కొడుతూ గణపతి నిమజ్జనం కమిటీ వారు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో వై.కే.రాజు, శ్రీనివాస్, అల్లు రమణ, పి.పి.రాజు, సత్యవేణి, లక్ష్మి, హేమాదేవి తదితరులు పాల్గొన్నారు.

## వైద్య సహాయానికి బాసటగా నిలుస్తున్న కూటమి ప్రభుత్వం



**జగ్గంపేట, మేజర్ న్యూస్ :** వైద్యం చేయించుకుని ఇబ్బందులు ఎదుర్కొంటున్న పేద ప్రజలకు సీఎం రిలీఫ్ ఫండ్ ద్వారా ఉపశమనం కలిగిస్తుంది. అని జగ్గంపేట నియోజకవర్గం అభివృద్ధి కమిటీ చైర్మన్, జిల్లా టిడిపి అధ్యక్షులు జ్యోతుల నవీన్ అన్నారు. సీఎం రిలీఫ్ ఫండ్ మంజూరు చేయించడంలో జగ్గంపేట ఎమ్మెల్యే జ్యోతుల నెహ్రూ ఆసక్తి కనబరుస్తూ ఒకటికి రెండుసార్లు తిరిగిన సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులను మంజూరు చేయించుకొస్తున్నారు. అని నవీన్ అన్నారు. అత్యధికంగా జగ్గంపేట నియోజకవర్గంలో కూటమి ప్రభుత్వం ఏర్పడి సంవత్సరకాలం పూర్తి అయిన సందర్భంగా మూడు కోట్ల పైగా సీఎం రిలీఫ్ ఫండ్ మంజూరయ్యాయి అంటే ఆయన యొక్క కష్టం, కృషి ఎంత ఉందో తెలుస్తోంది అని నవీన్ అన్నారు. పేద ప్రజలు వైద్య ఖర్చుల విషయంలో ఇబ్బందులను ఎదుర్కొని అప్పుల పాలైన వారున్నారు. బాధలను గ్రహించిన ఎమ్మెల్యే జ్యోతుల నెహ్రూ పార్టీలు అతీతంగా వైద్యసహాన్ని అందిస్తున్నారు. పార్టీలకు అతీతంగా సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులు అందించడం వలన కార్యకర్తల నుండి విమర్శలు కూడా ఎదుర్కొన్న సందర్భాలు ఉన్నాయి. అయినప్పటికీ వైద్య సహాయం అందించడానికి ఆయన ఎనలేని కృషి చేస్తున్నారు. అని నవీన్ అన్నారు. శనివారం ఒక్కరోజులోనే 36 మందికి సుమారు 26,08,211 రూపాయలు సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులు అందించడం ఆయన కృషికి నిదర్శనంగా చెప్పవచ్చు. రాష్ట్ర ప్రభుత్వం ఆర్థిక ఇబ్బందులు ఎదుర్కొంటున్నా, ఆపదలో ఆదుకుంటున్న ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడుకి విశేషంగా కృషి చేస్తున్న జ్యోతుల నెహ్రూకి వైద్య సహాయం అందుకున్న పేద ప్రజలు కృతజ్ఞతలు తెలియజేస్తున్నారు అని నవీన్ అన్నారు. ఎస్వీఎస్ అప్పలరాజు, జీను మణిబాబు, ఆర్యవైశ్య డైరెక్టర్ కొత్త కొండబాబు, తోట రవి, బుర్రి సత్తిబాబు, తోట గాంధీ, దేవరపల్లి మూర్తి, అనుకుల శ్రీకాంత్, పాండ్రంగి రాంబాబు, జంపన సీతారామచంద్ర వర్మ, కురుకూరి వీర వెంకట చౌదరి, పురంశెట్టి శివాజీ, కంచుమర్తి రాఘవ, పులపర్తి బుజ్జి తదితరులు పాల్గొన్నారు.

## ట్రంపు విధించిన సుంకాలకు వ్యతిరేకంగా సి.పి.ఎం ధర్నా




**సామర్లకోట,మేజర్‌న్యూస్ :** అమెరికా అధ్యక్షుడు డోనాల్డ్ ట్రంప్ విధిస్తున్న 50% సుంకాలను వ్యతిరేకిస్తూ సి.పి.ఎం ఆధ్వర్యంలో శనివారం ఎమ్మార్వో కార్యాలయం ఎదుట ధర్నా నిర్వహించారు. సిపిఎం జిల్లా కార్యదర్శి కరణం ప్రసాద్‌రావు మాట్లాడుతూ ట్రంప్ విధించిన 50% శుంకాల వల్ల కాకినాడ జిల్లా ఆక్వా రంగం తీవ్ర సంక్షోభంలోకి వెళ్లిందని అన్నారు. సంవత్సరానికి 10 లక్షల టన్నుల ఆక్వా ఉత్పత్తులు జిల్లా నుంచిఎగుమతి అవుతున్నాయని అన్నారు. కొనపాపపేట సముద్రతీరం ఏర్పాటుచేసిన హెచరీస్, ఆక్వా ఫీడ్ తయారీ పరిశ్రమలు, ప్రాసెసింగ్ యూనిట్లలో సుమారు లక్ష మంది కార్మికులు ప్రత్యక్ష ఉపాధి పొందుతున్నారని అన్నారు. ఆక్వా సాగు యంత్రాలు, మందుల అమ్మే దుకాణాల ద్వారా ప్రత్యక్షంగా, పరోక్షకంగా ఉపాధి పొందుతున్న 50వేల మంది కార్మికుల నష్టపోతారని అన్నారు. ఈ సంక్షోభం కారణంగా జిల్లాలోని నెక్కంటి, దేవి, అవంతి, అపెక్స్ వంటి పెద్ద యూనిట్లలో ప్రొడక్షన్‌ని 50 శాతానికి పరిమితం చేసి చిన్న యూనిట్లను మూసివేశారు. దీనికారణంగా కార్మికులను యాజమాన్యాలు తొలగించడం జరిగిందని అన్నారు. కొన్ని పరిశ్రమల్లో ఎనిమిది గంటల స్థానంలో 12 గంటల పనిని పెంచుతూ సంక్షోభ నష్టాన్ని కార్మికులపై నేడుతున్నారని అన్నారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు దేశ ప్రయోజనాలు కాపాడేందుకు సార్వభౌమత్వాన్ని పరిరక్షణ కోసం నిలబడాలని అన్నారు. ఈ కార్యక్రమంలో సిపిఎం పట్టణ నాయకులు బాలం శ్రీనివాస్, కరణం గోవిందరాజు, బాలం హరిబాబు, కరణం ఏడుకొండలు, జగదీష్, పవన్, బాలం సత్తిబాబు, పంపాల శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

## గుర్తుతెలియని యువకుని అనుమానాధస్పద మృతిపై కేసు నమోదు



**రావులపాలెం,మేజర్‌న్యూస్ :** రావులపాలెం పోలీస్ స్టేషన్ పరిధిలో గల రావులపాలెం నుండి అమలాపురం పోవు రహదారిలో స్థానిక హై స్కూల్ దాటిన తర్వాత రోడ్డు ప్రక్కన కాలవ చెంత సుమారు 35 నుంచి 40 సంవత్సరాల వయస్సు కలిగిన గుర్తుతెలియని మగ శవమున్నట్లు రావులపాలెం పోలీస్ స్టేషన్‌కు రాబడిన సమాచారంపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు రావులపాలెం టౌన్ సిఐ శేఖర్‌బాబు తెలిపారు.

## లక్ష్మీపురం ప్రభుత్వ ఆసుపత్రిలో లో వోల్టేజ్ సమస్యకు శాశ్వత పరిష్కారం

– ఎమ్మెల్యే ఆదేశాలతో పిహెచ్‌సి ని పరిశీలించిన ఏఈ



**ఎటపాక, మేజర్ న్యూస్ :** అల్లూరి సీతారామరాజు జిల్లా ఎటపాక మండలం లక్ష్మీపురం ప్రభుత్వ ఆసుపత్రి లో రక్త పరీక్ష నిర్ధారణ పరికరాలు ఉన్నప్పటికీ లో వోల్టేజ్ కరెంట్ సమస్య వల్ల అవి సరిగా పనిచేయట్లేదని,లో వోల్టేజ్ కరెంటు సమస్య పరిష్కరించాలని లక్ష్మీపురం పంచాయతీ తెలుగుదేశం పార్టీ స్థానిక నాయకులు కణితి మధు, ఉండేటి రమేష్, ఎమ్మెల్యే మిర్యాల శిరీష భాస్కర్ కి వరద ప్రభావిత ప్రాంతాలలో పర్యటించిన వినతి పత్రం అందజేశారు. వినతి పత్రం అందుకున్న ఎమ్మెల్యే అర్జీ స్వీకరించిన తక్షణమే సమస్య పరిష్కారానికి సంబంధిత ఎటపాక మండల విద్యుత్ సిబ్బందికి ఆదేశాలు జారీ చేశారు. వారు వెంటనే స్పందించి నటువంటి ఎటపాక మండల ఏఈ సంబంధిత లక్ష్మీపురం ప్రభుత్వ ఆసుపత్రిని పరిశీలించారు. లో వోల్టేజ్ సమస్యకు శాశ్వత పరిష్కారం చేసే విధంగా చర్యలు చేపడతామని తెలియజేశారు. స్థానిక నాయకులు సమస్యని ఎమ్మెల్యేకి తెలియజేయంగానే పరిష్కారానికి మార్గం చూపించినటువంటి ఎమ్మెల్యే కి లక్ష్మీపురం తెలుగుదేశం పార్టీ నాయకులు గ్రామస్తులు ఎల్లప్పుడూ రుణపడి ఉంటామని ధన్యవాదాలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ నాయకులు కణితి మధు, గ్రామ కమిటీ అధ్యక్షులు ఉండేటి రమేష్, ఉండేటి ఎంకన్న, పనితి భూపతి రావు, లైన్ మెన్ తదితరులు పాల్గొన్నారు.

### ఎన్ఐఆర్ఎఫ్ ర్యాంకింగ్ సాధించిన కళాశాలలకు అభినందనలు



**రాజానగరం, మేజర్ న్యూస్ :** ఆదికవి నన్నయ విశ్వవిద్యాలయం పరిధిలోని బి.వి.రాజు కాలేజ్ భీమవరం మరియు గవర్నమెంట్ ఆర్ట్స్ కాలేజ్ రాజమహేంద్రవరం ఎన్ఐఆర్ఎఫ్ ర్యాంకింగ్ సాధించారని వీసీ ఆచార్య ప్రసన్నశ్రీ, రిజిస్ట్రార్ ఆచార్య కె.వి.స్వామి అభినందనలు తెలిపారు. శనివారం యూనివర్సిటీలో రిజిస్ట్రార్ చేతుల మీదుగా బీవీ రాజు కాలేజ్ అధికారులు ఎన్ఐఆర్ఎఫ్ ర్యాంకింగ్ సర్టిఫికెట్ అందుకున్నారు. దీనికి సంబంధించిన వివరాలను రిజిస్ట్రార్ తెలియజేస్తూ భారత ప్రభుత్వం విద్యా మంత్రిత్వ శాఖ ద్వారా 2025 సెప్టెంబర్ 4వ తేదీన విడుదలైన చీఫ్ఱశీఖ్రీ ×అర్ఈబఱశీఖ్రీ ఝఅఎఱఅస్త్ర ఖీతీఝఎవషశీతీఎ (చీ×=ఖీ) -2025 ప్రకారం కాలేజీలు (ఆర్ట్స్ & సైన్స్) విభాగంలో 201-300 ర్యాంక్ బ్యాండ్ లో స్థానం దక్కించుకున్న విశ్వవిద్యాలయ రెండు అనుబంధ స్వయంప్రతిపత్తి కాలేజీలు ఉండడం గర్వకారణంగా ఉందన్నారు. ఈ ఏడాది ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలోని ఐదు ఆర్ట్స్ & సైన్స్ కాలేజీలకే ఈ గుర్తింపు లభించగా, అందులో రెండు కాలేజీలు ఆదికవి నన్నయ విశ్వవిద్యాలయానికి అనుబంధ కాలేజీలుగా ఉండటం విశేషం అన్నారు. ఈ సందర్భంగా ఆదికవి నన్నయ విశ్వవిద్యాలయం ఉపకులపతి ప్రొఫెసర్ ఎస్. ప్రసన్న శ్రీ మరియు రిజిస్ట్రార్ ప్రొఫెసర్ కె.వి. స్వామి ఈ రెండు కాలేజీల మేనేజ్మెంట్, ప్రిన్సిపాల్స్, అధ్యాపకులు, విద్యార్థులు మరియు సిబ్బందికి శుభాభినందనలు తెలిపారు. ఈ కార్యక్రమంలో బి.వి.రాజు కాలేజ్ ప్రిన్సిపాల్ డా ఐ.ఆర్. కృష్ణంరాజు, వైస్ ప్రిన్సిపాల్ ఆచార్య సిహెచ్. సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.

# ట్రంప్ విధించిన సుంకాలను రద్దుచేయాలని కోరుతూ వామపక్షాలు నిరసన




– ట్రంప్ విధానాలతో వ్యవసాయ, ఆక్వా రంగం తీవ్ర సంక్షోభం

– సీపీఐ సీపీఎం జిల్లా కార్యదర్శిలు తాటిపాక మధు, అరుణ్

**రాజమండ్రి,మేజర్‌న్యూస్ :** ఆక్వా తదితర రంగాలపై అమెరికా అధ్యక్షుడు డోనాల్డ్ ట్రంప్ విధించిన 50% సుంకాలను రద్దుచేయాలని కోరుతూ శనివారం ఉదయం స్థానిక శ్యామల సెంటర్ వద్ద సీపీఐ సీపీఎం సీపీఐ ఎంఎల్ రెండు న్యూడెమోక్రసీ పార్టీల ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున ధర్నా నిర్వహించారు. ట్రంప్, ప్రధాని మోడీకి వ్యతిరేకంగా నినాదాలు చేశారు. ఈ నిరసనను ఉద్దేశించి వామపక్ష నాయకులు టీ.అరుణ్, టీ.మధు, చీకట్ల వెంకటేశ్వరావు మాట్లాడుతూ అమెరికా నిర్ణయాల వలన రాష్ట్ర ఆక్వా, టెక్స్‌టైల్,గార్మెంట్స్ రంగాలు తీవ్రంగా దెబ్బతింటున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. రొయ్యల ధరలు గణనీయంగా పడిపోవడంతో తీరప్రాంత రైతులు ఆర్థిక సంక్షోభంలోకి నెట్టబడ్డారని, గార్మెంట్స్ మిల్లులు, ఫ్యాక్టరీల్లో పనిచేస్తున్న వేలాది మహిళా కార్మికుల ఉపాధి ప్రమాదంలో ఉందని పేర్కొన్నారు. కేంద్ర ప్రజల ప్రయోజనాల కంటే అమెరికా ప్రయోజనాలను కాపాడటంలోఆసక్తి చూపుతున్నారని, ఇది అత్యంత దురదృష్టకరమని కోట,చిన్నిలు మండిపడ్డారు. అమెరికా వీసా నిబంధనల కఠినతరం భారత విద్యార్థుల భవిష్యత్తుపై ప్రతికూల ప్రభావం చూపుతోందని తెలిపారు. కేంద్రంలోని మోడీ సర్కారు మౌనం గర్హనీయమని వామపక్ష నాయకులు తీవ్రంగా విమర్శించారు. భారతదేశ వాణిజ్య ఎగుమతి, దిగుమతులపై ట్రంప్ విధించిన సుంకాల టారిఫ్‌లను తక్షణమే రద్దుచేయాలని, అమెరికా ఆంక్షల పట్ల మోడీ ఉదాసీన వైఖరి విడనాడాలని అన్నారు. అమెరికా ప్రపంచ పోలీస్‌గా పెత్తనం చేయడం తగదని అన్నారు. కాంగ్రెస్ నాయకులు రుద్రరాజు ప్రధాని మోడీ దొంగ ఓట్లతో గద్దెనెక్కారని అన్నారు. ఇంకా ఈ కార్యక్రమం లో వామపక్ష పార్టీల నాయకులు టీ.ప్రకాష్, పి.పవన్,ఎం.ఎస్‌మూర్తి, వీ.కొండలరావు, పి.లావణ్య, సప్ప రమణ, జే.సత్తిబాబు,కె.కిరణ్ కుమార్, టి.నాగేశ్వరావు, పి.త్రిమూర్తులు, కె.శ్రీనువాస్, ఎస్.నౌరోజీ, నల్ల రామారావు, పి.దేముడు బాబు, సుందర్ బాబు, రెడ్డిరమణ,ఏపీసీఎల్సీ అధ్యక్షులు రామనారాయణ తదితరులు పాల్గొన్నారు.

# అంతర్గత రహదారుల మరమ్మతులు



**చింతూరు, మేజర్ న్యూస్ :** ఎం.ఎల్.ఏ మిరియాల శిరీష దేవి ఆదేశాలు మేరకు టిడిపి మండల అధ్యక్షులు జమాల్ ఖాన్ అంతర్గత రహదారుల మరమ్మతులు చేశారు. దశాబ్ద కాలంగా చింతూరు మండల కేంద్రంలో అంతర్గత రహదారులు అత్యంత దారుణంగా నడిచేందుకు కూడా వీలు లేకుండా ప్రజలకి నరకం చూపిస్తున్నాయి. చిన్న పాటీ వర్షానికి మోకాలు లోతు బురద ఏర్పడి జనజీవనం విసుగెత్తిపోయింది. ఎస్టి కాలనీ, గొల్ల బజారు వాడ బజారు వీధుల్లో అంతర్గత రహదారులు పూర్తిగా శిథిలమై ప్రమాదకరంగా మారిపోయాయి. వర్షాలకు వరదలకు కొట్టుకుపోయిన ఈ రహదారులు పట్టించుకునే నాధుడే కరువై నాడు. ప్రజల ఇబ్బందులను గమనించి నేనున్నానంటూ ముందుకు వచ్చిన ప్రముఖ ఆయుర్వేద వైద్యులు జెకెసి ట్రస్ట్ చైర్మన్ టిడిపి మండల అధ్యక్షులు మొహమ్మద్ జమాల్ ఖాన్ తన సొంత ఖర్చులతో తన సొంత సిబ్బందితో శనివారం రోడ్లను జెసిబి , బ్లేడ్ డాక్టర్లను తెప్పించి ఎండలో తానే స్వయంగా రోడ్లపై నిలబడి పేరుకుపోయిన బురదను తీసివేయించారు. పాల్వంచ నుండి వెట్ మ్యాక్స్ ను రాత్రికి రాత్రే తెప్పించి శిథిలమైన రోడ్లపై వెట్ మిక్స్‌ను వేయించి రహదారి సౌకర్యాన్ని కల్పించడం జరిగింది. వాహనాలు నడిచేందుకు వీలుగా ప్రజల సౌకర్యార్థం రోడ్డు మరమ్మతులను చేయించి తన గొప్పతనాన్ని చాటుకున్నారు. ఈ కార్యక్రమంలో సహాయకులుగా మాజీ మండల అధ్యక్షులు ఎండి జహంగీర్, వ్యవసాయ మార్కెట్ కమిటీ సభ్యుడు పసుపులేటి సాల్మన్ రాజు, ట్రస్ట్ సభ్యులు రియాజ్, అబరార్ ఖాన్, ఫిరోజ్. సమీర్, వినోద్, షారుక్ పాల్గొన్నారు.

# అక్రమ కట్టడాలు కూల్చకపోతే ఉద్యమం ఉధృతం



**రంపచోడవరం, మేజర్ న్యూస్ :** ఏజెన్సీ ప్రాంతంలో అన్ని రకాల నాన్ ట్రైబల్స్ అక్రమ కట్టడాలను గుర్తించి, తక్షణమే కూల్చకపోతే ఉద్యమం ఉధృతం చేస్తామని ఆదివాసీ సంక్షేమ పరిషత్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కుంజా శ్రీను హెచ్చరించారు. గంగవరం మండలంలో అమాయకులు మాత్రమే అక్రమ దారులుగా ఉన్నారా, బడా నాన్ ట్రైబల్ అక్రమ కట్టడాలు ఆక్రమణల జాబితాలో ఎందుకు గుర్తించలేదని ఆయన ప్రశ్నించారు. ఏజెన్సీ లో అధికారులకు నచ్చినట్లు అక్రమ కట్టడాలు గుర్తించడం సరి కాదన్నారు. గంగవరం మండలం రాజవరం గ్రామంలో శనివారం ఆదివాసీ సంక్షేమ పరిషత్ సమావేశం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరైన ఆదివాసి సంక్షేమ పరిషత్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కుంజా శ్రీను మాట్లాడుతూ అల్లూరి సీతారామరాజు జిల్లా ఏజెన్సీ ప్రాంతాల్లో అక్రమ, కట్టడాల తొలగింపు ప్రక్రియ చేపట్టాలని ఉత్తర్వులు జారీ చేసిన జిల్లా కలెక్టర్ ఇప్పుడు అక్రమ కట్టడాలు తొలగింపు ప్రక్రియను మర్చిపోయారని విమర్శించారు. గంగవరం మండలం పరిధిలోని అక్రమ కట్టడాల జాబితా ఇవ్వాలని ఆర్టీఐ ద్వారా కోరగా రెవెన్యూ అధికారులు ఇచ్చిన సమాచారం ఆశ్చర్యంగా ఉందని, స్థానిక ఆదివాసీలు, చిన్నచిన్న నాన్ ట్రైబల్స్ అక్రమ కట్టడాల జాబితా మాత్రమే రూపొందించారని, అసలైన నాన్ ట్రైబల్ అక్రమ కట్టడాలు మాత్రం ఆక్రమణల జాబితాలో గుర్తించలేదని, అక్రమ కట్టడాలు ఎవరు కట్టినా ఆదివాసీ సంక్షేమ పరిషత్ వదిలిపెట్టదన్నారు. ప్రభుత్వం, న్యాయస్థానాలు ఉత్తర్వులు మేరకు అల్లూరి జిల్లాలో అక్రమ కట్టడాలు గుర్తించి తొలగించాలని ఉత్తర్వులు జారీ చేసిన జిల్లా కలెక్టర్ గారే ఇప్పుడు అక్రమ కట్టడాలు తొలగింపు ప్రక్రియపై నోరు మెదపడటం లేదని, దీన్ని అదునుగా చేసుకున్న రెవెన్యూ అధికారులు తూతూ మంత్రంగా అక్రమ కట్టడాలను గుర్తించి బడా నాన్ ట్రైబల్స్ నుంచి ముడుపులు తీసుకొని వాళ్లని అక్రమ కట్టడాల జాబితాలో గుర్తించలేదని ఆయన విమర్శించారు. నోటీసులు ఇచ్చి, అక్రమ కట్టడాలు కూల్చకుండా అధికారులు ఎందుకు కాలయాపన చేస్తున్నారో సమాధానం చెప్పాలన్నారు. కొన్ని పంచాయతీలు పరిధిలో అక్రమ కట్టడాలు ఉన్నప్పటికీ ఎటువంటి అక్రమ కట్టడం లేనట్టు, మరికొన్నిచోట్ల 50 నుంచి 100కు పైగా అక్రమ కట్టడాలు ఉన్నచోట ఒకటి రెండు అక్రమ కట్టడాలను గుర్తించినట్లు సమాచారం ద్వారా అడిగిన వివరాల్లో రెవెన్యూ అధికారులు పేర్కొన్నారని, ఇది అత్యంత దుర్మార్గమైన విషయమన్నారు. సర్వేయర్, పంచాయతీ, రెవెన్యూ అధికారులు నాన్ ట్రైబల్స్ తో కుమ్మక్కై తప్పుడు పద్ధతిలో అక్రమ కట్టడాలను గుర్తిస్తున్నారని, అక్రమ కట్టడాలు గుర్తింపు విషయంలో అధికారులు చిత్తశుద్ధితో పనిచేయాలని ఆయన కోరారు. గతంలో జిఎం పాలెం పంచాయతీ నుంచి అక్రమ కట్టడాలు తొలగించాలని జాతీయ షెడ్యూల్ తెగల కమీషన్ కు ఫిర్యాదు చేసి ఉన్నామని, దీనికి సంబంధించి అల్లూరు జిల్లా కలెక్టర్ కు 30 రోజుల్లో నివేదిక ఇవ్వాలని నోటీసులు ఇచ్చినప్పటికీ కనీసం ఇప్పటివరకు జిల్లా కలెక్టర్, ఐటిడిఏ అధికారులు, రెవెన్యూ అధికారులు ఆ నోటీసులపై విచారణ జరిపిన దాఖలాలు లేవని ఆయన మండిపడ్డారు. అధికారులు నిర్లక్ష్య వైఖరికి తప్పకుండా ఆదివాసీ సంక్షేమ పరిషత్ ఉద్యమం ద్వారా బుద్ధి చెబుతుందని ఆయన హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో ఆదివాసి సంక్షేమ పరిషత్ డివిజన్ ప్రధాన కార్యదర్శి చోడి ప్రదీప్ కుమార్ దొర, డివిజన్ కోఆర్డినేటర్ పీట ప్రసాద్, మండల అధ్యక్షులు కంగల అబ్బాయి దొర, మండల నాయకులు చోడి ఏడుకొండల దొర, పండా రాంబాబు, పీసా కమిటీ కార్యదర్శి ముర్రం బుచ్చన్న దొర, కంగల వెంకట్రావు, చవలం వెంకన్న దొర, చిన్నాల దొర, నాగేశ్వరరావు పాల్గొన్నారు.

# శ్రీ సత్యదేవుని దర్శించుకున్న

## ఎపిఇపిడిసిఎల్ చైర్మన్ & మేనేజింగ్ డైరెక్టర్ ఇమ్మాది పృథ్వి తేజ్



**అన్నవరం,మేజర్‌న్యూస్ :** కాకినాడ జిల్లా శంఖవరం మండలం అన్నవరం ప్రముఖ పుణ్యక్షేత్రం శ్రీవీరవెంకట సత్యనారాయణ స్వామివారి దర్శనార్థం ఎపిఇపిడిసిఎల్ చైర్మన్&మేనేజింగ్ డైరెక్టర్ ఇమ్మాది పృథ్వి తేజ్ కుటుంబ సమేతముగా స్వామివారి సన్నిధికి విచ్చేశారు. దేవస్థానం ఆలయ ఈవో వీర్ల సుబ్బారావు ఆలయ మర్యాదలతో ఘన స్వాగతంపలికారు. ఈ స్వామి అమ్మవాలను దర్శించుకుని ప్రత్యేకపూజలు నిర్వహించారు. దర్శనా నంతరం వేద పండితులు వేద ఆశీర్వచనం అందించగా ఈవో వీర్ల సుబ్బారావు శ్రీ స్వామివారి శేష వస్త్రము, శ్రీస్వామివారి ప్రసాదము అందజేశారు. ఈకార్యక్రమంలో దేవస్థానం అధికారులు, ఆలయ విభాగం అధికారి తదితరులు పాల్గొన్నారు.

## శృంగార వల్లభ స్వామి వారిని దర్శించుకున్న భక్తులు



**పెద్దాపురం, రూరల్, మేజర్‌న్యూస్ :** పెద్దాపురం మండలం, తిరుపతి గ్రామంలో వేంచేసియున్న శ్రీశ్రీ శృంగార వల్లభ స్వామిని శనివారం వేలాది సంఖ్యలో భక్తులు దర్శించుకోవడం జరిగింది. ఈ సందర్భంగా కార్యనిర్యాణాధికారి వడ్డి శ్రీనివాసరావు మాట్లాడుతూ ప్రత్యేక దర్శనం టికెట్ల ద్వారా రూ. 1,20,090/–, అన్నదాన విరాళాల ద్వారా రూ. 48,831/–లు, కేశఖండన ద్వారా రూ. 5,080/–, తులాభారం ద్వారా రూ. 300/– లడ్డూ ప్రసాదాల ద్వారా రూ. 14,130/– మొత్తం రూ. 1,88,431/–లు స్వామివారికి ఆదాయం రావడం జరిగిందని తెలిపారు. వేద పండితులు ఆధ్వర్యంలో స్వామివారిని పుష్పాలతో ప్రత్యేకంగా అలంకరించడం జరిగింది. అలాగే దేవస్థానం తరపున ఉదయం పులిహోర ప్రసాదం పంపిణీ చేశారు. అనంతరం భక్తులు అన్నదాన కార్యక్రమంలో పాల్గొని, స్వామి వారి ప్రసాదం స్వీకరించారు. ఈ కార్యక్రమంలో వేదపండితులు పెద్దింటి నారాయణాచార్యులు, ఆలయ సిబ్బంది కృష్ణ, ఇతర స్వచ్ఛంద సేవకులు, వేలాది సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు.

## పథకాలు సరే, పనులు పూర్తి చేయరా?



**రంపచోడవరం,మేజర్‌న్యూస్ :** గిరిజన గ్రామాలకు పథకాలు మంజూరు చేసినా,ప్రభుత్వం పనులు పూర్తి చేయడం లేదని ముసురుమిల్లి ఎంపీటీసీ సభ్యులు వంశీ కుంజం విమర్శించారు. రంపచోడవరం మండలం తామరపల్లి పంచాయతీ గోపవరం గ్రామంలో ఆది కర్మ యోగి కార్యక్రమం సర్పంచ్ మిర్తివాడ ఆనంద్ రెడ్డి అధ్యక్షతన జరిగిన కార్యక్రమానికి హాజరైన ముసురుమిల్లి ఎంపీటీసీ సభ్యులు వంశీ కుంజం ఈ సందర్భంగా మాట్లాడుతూ గతంలో ఇది గ్రామం ప్రధానమంత్రి ఆదర్శ గ్రామంగా మంజూరైందని, కానీ ఈరోజుకీ ఆ నిధులతో పనులు అభివృద్ధి చేపట్టలేదన్నారు. అంతే కాకుండా గతంలో నాడు –నేడు భాగంగా పాఠశాల భవనం సగం పనులే పూర్తి అయ్యాయని, అంతే కాకుండా పాఠశాల పాత భవనాలు స్థానంలో కొత్త భవనాలు నిర్మాణం చేపట్టాలన్నారు. గ్రామాల్లో సీసీ రోడ్లు, డ్రెనేజిలు చాలా చోట్ల అవసరం ఉందని, నీళ్ల ట్యాంక్ కొత్తది ఒకటి కావాలని, గ్రాములో చాలా మందికి నూతన ఇళ్ళు మంజూరు చేయాలని, కమ్యూనిటీ హాల్, గౌడౌన్ లు కావాలని, అంగన్వాడీ భవనం సగంలో ఆగిందని, వాటి పనులు త్వరగా మొదలుపెట్టి పూర్తి చేయాలన్నారు. ఈ గ్రామాల్లో మహిళలు ఇతరుల పనులకు బయటకు వెళ్ళవలసి వస్తుందని,జీడీ పిక్కల ఫ్యాకటరీ, పేపర్ ప్లేట్స్ యూనిట్ ఏర్పాటు చేస్తే వారికి ఆర్థికంగా ఉపయోగపడుతుందని, యువతకు వాలీబాల్ కోర్ట్ నిర్మించాలని విజ్ఞప్తి చేశారు. అనంతరం స్కూల్, అంగన్వాడీ, రోడ్డు, డ్రైనేజిలు గ్రామ పరిస్థితి ఎలా ఉందో డిప్యూటీ ఎంపీడీఓ రాజబాబుకు చూపించడం జరిగింది. ఈ కార్యక్రమంలో వార్డ్ మెంబర్స్ గంగ, బాపనమ్మ, పీసా కార్యదర్శి బందం రవి, ఇంచార్జి పంచాయతీ కార్యదర్శి ఫాండు, మాజీ సర్పంచ్ బాపిరాజు, మాజీ ఎంపీటీసీ సభ్యులు తురసం వీరయమ్మ, ఆనందరావు, అబ్బులు పీసా కార్యదర్శి నరసరెడ్డి, పీసా ఉపాధ్యక్షులు వేమన్న పాల్గొన్నారు.

# సకల దేవతా సమిష్టి స్వరూపం మహా గణపతి



- రాష్ట్ర పర్యాటక, సాంస్కృతిక, సినిమాటోగ్రఫీ మంత్రి కందుల దుర్గేష్
- నిడదవోలులో పలు వినాయక మండపాలు సందర్శించి ప్రత్యేక పూజలు నిర్వహించిన మంత్రి కందుల దుర్గేష్
- ఎలాంటి విఘ్నాలు లేకుండా ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం ప్రగతి పథంలో ముందుకు సాగాలని భగవంతున్ని ప్రార్థించిన మంత్రి దుర్గేష్

**పెరవలి, మేజర్ న్యూస్** : ఎలాంటి విఘ్నాలు లేకుండా ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం ప్రగతి పథంలో ముందుకు సాగాలని మంత్రి కందుల దుర్గేష్ ఆది దేవుడైన వినాయకుణ్ణి ప్రార్థించారు. సెప్టెంబర్ 6వ తేదీ శనివారం నిడదవోలు పట్టణంలోని గణేష్ చౌక్ సెంటర్, 24వ వార్డులో పర్యటించిన మంత్రి దుర్గేష్ నిర్వాహకులు, పూజా కమిటీల కోరిక మేరకు వినాయక మండపాలను సందర్శించి ప్రత్యేక పూజలు నిర్వహించారు. భక్తులు అందించిన నైవేద్యాన్ని స్వీకరించారు. రాష్ట్రంలోని ప్రతి కుటుంబం సుఖ, సంతోషాలతో అభివృద్ధి చెందాలని ఆకాంక్షించారు. విఘ్నాలను తొలగించే గణేశుడిని ప్రతి ఒక్కరూ భక్తిశ్రద్ధలతో పూజించి ఆయన కృపకు పాత్రులు కావాలని పిలుపునిచ్చారు. తొలుత గణేష్ చౌక్ సెంటర్ గా పేరొందిన పూజా గణపతి కుమార స్వామి వార్ల ఆలయంలో 103వ వినాయకచవితి నవరాత్రి ఉత్సవాలలో మంత్రి దుర్గేష్ పాల్గొన్నారు. ఎంతో చరిత్ర కలిగిన ఈ ఆలయంలో ప్రతి ఏటా గణపతి నవరాత్రి ఉత్సవాలను కారింకి సాయిబాబు గణపతి అత్యంత ప్రతిష్టాత్మకంగా క్రమశిక్షణతో నిర్వహిస్తున్నారని మంత్రి దుర్గేష్ అన్నారు. ఈ సందర్భంగా ఆయనకు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. అంతకుముందు రాష్ట్రంలోని పలు ప్రాంతాల నుండి వచ్చిన కళాకారులు తమ ప్రతిభను ప్రదర్శించి మంత్రి దుర్గేష్ కు ఘనస్వాగతం పలికారు. అనంతరం 24వ వార్డులోని ఎస్టీ కాలనీలో ఏర్పాటు చేసిన గణపతిని సందర్శించిన మంత్రి దుర్గేష్ ప్రత్యేక పూజలు చేశారు. ఈ సందర్భంగా మహా గణపతి అనుగ్రహం అందరిపై ఉండాలని మంత్రి దుర్గేష్ కాంక్షించారు. ఎస్టీ కాలనీ అభివృద్ధికి చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు. ఈ సందర్భంగా జై బోలో గణేష్ మహారాజ్ కి జై అని మంత్రి దుర్గేష్ నినదించారు. ఈ పర్యటనలో మంత్రి దుర్గేష్ తో పాటు నిడదవోలు మున్సిపల్ ఛైర్మన్ భూపతి ఆదినారాయణ, కూటమి నాయకులు పాల్గొన్నారు.

# గణపతి నవరాత్రి మహోత్సవ మహా అన్న సమారాధన

- భారీగా హాజరైన భక్తులు 3000 మందికి అన్నదానం





**జగ్గంపేట, మేజర్ న్యూస్** : కాకినాడ జిల్లా జగ్గంపేట సెప్టెంబర్ 6: జగ్గంపేట మండలం రామవరం వద్ద గల ది జగ్గంపేట లారీ ఓనర్స్ అసోసియేషన్ భవనం వద్ద ఘనంగా గణపతి నవరాత్రి మహోత్సవాలు నిర్వహించారు. అసోసియేషన్ గౌరవ అధ్యక్షులు మారిశెట్టి రాధా, ప్రెసిడెంట్ దవులూరి ఈశ్వరరావు ఆధ్వర్యంలో శనివారం భారీ అన్న సమారాధన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి అధిక సంఖ్యలో భక్తుల హాజరై 3000 మంది అన్న ప్రసాదం స్వీకరించారు. ఈ సందర్భంగా అసోసియేషన్ గౌరవ అధ్యక్షులు మారిశెట్టి రాధా, యూనియన్ నాయకులు వర్మ మాట్లాడుతూ 1987వ సంవత్సరంలో గణపతి నవరాత్రి మహోత్సవాలు ప్రారంభించామని మధ్యలో కొద్ది కాలం నిర్వహించలేకపోయామని మళ్లీ 2005వ సంవత్సరం నుంచి పునః ప్రారంభించి 21 సంవత్సరాలుగా ప్రతి సంవత్సరం గణపతి నవరాత్రులు అంగరంగ వైభవంగా నిర్వహించి మహా అన్నదానం నిర్వహిస్తున్నామని మా అధ్యక్షులు దవులూరి ఈశ్వరరావు హైదరాబాద్ లో ఉండడంతో మిగతా కార్యవర్గం అంత కలిసి ఈ అన్న సమారాధన కార్యక్రమం నిర్వహించామని అన్నారు. దైవ కార్యక్రమాలే కాకుండా సమాజ సేవా కార్యక్రమాలు చేయాలని మాలో ఎవరికైనా ఆపద కలిగిన అనారోగ్యం కలిగిన వారికి అండగా మా యూనియన్ పని చేస్తుందని మా యూనియన్ సభ్యులు సిగిరెడ్డి రాంబాబు ఈ మధ్యకాలంలో దూరం అవటం మాకు కొద్దిగా బాధగా ఉందని అన్నారు. ఈ కార్యక్రమంలో ఎం.కె.వి.వర్మ, ట్రెజరర్ మారిశెట్టి గణేశ్వరరావు, సుబ్బరాజు, బుజ్జి, గంగాధర్, సుంకర శ్రీనివాస్, చక్రవర్తి లారీ యూనియన్ ఓనర్లు పాల్గొన్నారు.

# అందరికీ న్యాయం - సమాజ శ్రేయస్సే లక్ష్యం




- జిల్లా ప్రధాన న్యాయమూర్తి గంధం సునీత

**రాజమహేంద్రవరం, మేజర్ న్యూస్** : తూర్పుగోదావరి జిల్లా న్యాయ సేవాధికార సంస్థ (డీఎల్ఎస్ఎ) ఆధ్వర్యంలో శనివారం స్థానిక జిల్లా కోర్టు ఆవరణలో శనివారం "చైల్డ్ ఫ్రెండ్లీ చట్టపరమైన సేవలు-2024" పై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి జిల్లా ప్రధాన న్యాయమూర్తి, డీఎల్ఎస్ఎ ఛైర్మన్ గంధం సునీత అధ్యక్షత వహించారు. ఈ సందర్భంగా జిల్లా ప్రధాన న్యాయమూర్తి గంధం సునీత మాట్లాడుతూ, రాజ్యాంగం సమాజంలోని ప్రతి వర్గానికి సమాన న్యాయం కల్పించడమే లక్ష్యమని తెలిపారు. మహిళలు, పిల్లలు, ఎస్సీ, ఎస్టీలు, వృద్ధులు, దివ్యాంగులు, ట్రాన్స్‌జెండర్లు, అసంఘటిత కార్మికులు తదితరులకు చీూూూా ఒ ాూూూూూా ఆధ్వర్యంలో ఉచిత న్యాయ సహాయం, రక్షణ అందిస్తున్నామని పేర్కొన్నారు. 2015 చైల్డ్ ప్రొటెక్షన్ యాక్ట్, 2021 డిసేబుల్డ్ యాక్టను సమీక్షించి, చైల్డ్ ఫ్రెండ్లీ యాక్ట్-2024 రూపుదిద్దుకున్నదన్నారు. ఇది పిల్లల రక్షణలో ఒక పెద్ద ముందడుగు అని అన్నారు. ప్రతి ప్రభుత్వ ఆసుపత్రిలో ఏర్పాటు చేసిన ాఅవ ాశీజూ సెంటర్‌ల ద్వారా పిల్లలలో పౌష్టికాహార లోపాలు, బాల్యవివాహాలు, చిన్న వయసులో గర్భధారణ వంటి సమస్యలపై ముందస్తు గుర్తింపు, నిరోధక చర్యలు చేపడుతున్నామని తెలిపారు. ఇటీవల జిల్లాలో చోటుచేసుకున్న రెండు ఘటనలను ప్రస్తావిస్తూ - కోరుకొండ మండలంలో 10వ తరగతి చదువుతున్న 14 ఏళ్ల బాలికకు నిశ్చయతాంబూలం జరుగుతుండగా, డీఎల్ఎస్ఎ జోక్యం చేసుకొని ఆపివేశారని, మరో ఘటనలో 14 ఏళ్ల బాలికకు వివాహం ఏర్పాటు చేస్తున్న సమాచారం రావడంతో, డీఎల్ఎస్ఎ అధికారులు వెంటనే వెళ్లి వివాహం నిలిపివేసి, బాలికను సంరక్షణా కేంద్రానికి తరలించారని వివరించారు. అదే సమయంలో తల్లితండ్రులకు అవగాహనా కల్పించడం జరిగిందన్నారు. డీఎల్ఎస్ఎ కార్యదర్శి శ్రీమతి ఎన్. శ్రీలక్ష్మి మాట్లాడుతూ, ప్రభుత్వాలు అమలు చేస్తున్న సంక్షేమ పథకాలు అర్హులైన వారికి చేరడానికి డీఎల్ఎస్ఎ తన వంతు సహకారం అందిస్తుందని చెప్పారు. మహిళలు, పిల్లలు, సీనియర్ సిటిజన్లు, దళితులు, గిరిజనులు, అక్రమ రవాణా బాధితులు వంటి వర్గాలకు చట్టపరమైన అవగాహన, రక్షణ కల్పించడం తమ ప్రధాన కర్తవ్యమని పేర్కొన్నారు. కార్యక్రమంలో బాల్య వివాహాలు, చిన్న వయసులో గర్భధారణ ప్రభావాలు, ఎస్సీ/ఎస్టీ పై దురాగతాలు, పిసిఆర్ చట్టం-1955, ఎస్సీ/ఎస్టీ (పివోఏ) చట్టం - 1989 అమలు, ఎన్‌జీవోల సెన్సిటైజేషన్, పిల్లలకు స్నేహపూర్వక చట్ట సేవలు వంటి అంశాలపై నిపుణులు వివరించారు. ఈ కార్యక్రమంలో న్యాయవాదులు, పారా లీగల్ వాలంటీర్లు, సమన్వయ శాఖల అధికారులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## రైల్వే స్టేషన్ రోడ్‌లో గల వినాయకుని దర్శించుకున్న అన్నవరం దేవస్థానం ఛైర్మన్





**అన్నవరం, మేజర్‌న్యూస్** : కాకినాడ జిల్లా శంఖవరం మండలం అన్నవరం రైల్వే స్టేషన్ రోడ్డులో ఉన్న నల్ల వినాయకుని ఆలయం వద్ద నవరాత్రుల్లో భాగంగా భారీ అన్నదానం కార్యక్రమం అన్నవరం దేవస్థానం ఛైర్మన్ ఐ.వి.రోహిత్ చేతుల మీదుగా వైభవంగా ప్రారంభించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన ఛైర్మన్ ఐ.వి.రోహిత్ ముందుగా వినాయకుని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం, కమిటీ సభ్యులందరితో కలిసి, అన్నదాన కార్యక్రమాన్ని ప్రారంభించారు.

## ప్రగతి ఇంజనీరింగ్ కళాశాల అధ్యాపకులకు నేషనల్ టీచర్స్ డే అవార్డులు 2025



**గండేపల్లి, మేజర్ న్యూస్** : జాతీయ ఉపాధ్యాయుల దినోత్సవం సందర్భంగా నీతి ఆయోగ్ వారిచే గుర్తిం పు పొందిన కౌన్సిల్ ఫర్ స్కిల్స్ అండ్ కాంపటెన్సిస్ (సీఎస్సీ) ఇండియా వారు నిర్వహించిన "నేషనల్ టీచర్స్ డే అవార్డులు 2025" లో ప్రగతి ఇంజనీరింగ్ కళాశాల అధ్యాపకులకు 4 విభాగాల్లో జాతీయస్థాయి ఉత్తమ అవార్డు వచ్చాయని కళాశాల ఛైర్మన్ డా. పి. కృష్ణారావు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కళాశాల ప్రిన్సిపాల్ డా. జి.నరేష్‌కి ఎక్సలెన్స్ ఇన్ లీడర్‌షిప్ అండ్ ప్రొఫెషనల్ డెవలప్‌మెంట్ అవార్డు; కళాశాల డీన్ కెరియర్ డెవలప్మెంట్ విభాగాధిపతి డా. యం.రాధికామణి కి విద్యార్థుల నియామకం మరియు కెరీర్ అభివృద్ధిలో అత్యుత్తమ ప్రతిభకు అవార్డు; కళాశాల సియస్‌సి విభాగాధిపతి డా. మంజుల దేవరకొండ వెంకట కు విద్యార్థుల విజయానికి అత్యుత్తమ సహకారం అందించినందుకు ఉత్తమ గురువు అవార్డు మరియు కళాశాల సియస్‌సి (ఏఐ ) విభాగాధిపతి యమ్.వి.రాజేష్ కు ఈ సంవత్సరపు ఉత్తమ ఉపాధ్యాయునిగా బోధనలో అత్యుత్తమ ప్రతిభ అవార్డులు అందుకున్నారు అని తెలియచేసారు. ఇంతటి విజయాన్ని అందించిన వారిని కళాశాల ఛైర్మన్ అభినందించారు. ఈ కార్యక్రమంలో డైరక్టర్ మేనేజ్మెంట్ ఎం.వి.హరనాథబాబు, వైస్ ప్రెసిడెంట్ ఎమ్.సతీష్, డైరక్టర్-అకడమిక్స్ డా. కె.సత్యనారాయణ, కంట్రోలర్ ఆఫ్ ఎగ్జామినేషన్స్ డా. వై.జయబాబు, వివిధ విభాగాధిపతులు, సీనియర్ అధ్యాపకులు మరియు కళాశాల అద్యాపకేతర సిబ్బంది పాల్గొన్నారు.

## అన్నవరం దేవస్థానం సిఆర్‌ఓ ఆఫీసుకు



**కాకినాడ జేఎన్టీయూ స్టీల్ బార్ చైర్స్ బహుకరణ**

**అన్నవరం, మేజర్‌న్యూస్** : కాకినాడ జిల్లా శంఖవరం మండలం అన్నవరం ప్రముఖ పుణ్యక్షేత్రమైన శ్రీ వీర వెంకట సత్యనారాయణ స్వామివారి దేవస్థానం సెంట్రల్ రిజర్వేషన్ కార్యాలయం సిఆర్‌ఓకు కాకినాడ జేఎన్టీయూ ప్రొఫెసర్ సుమలత, ఉదయ్ శంకర్ 2స్టాండ్ బార్ చైర్స్ స్టీల్ బహుకరించినారు.

## స్మార్ట్ కార్డ్‌ల పంపిణీ వేగవంతం



- తహశీల్దార్ వెంకటలక్ష్మీ

**పెద్దాపురం, రూరల్, మేజర్‌న్యూస్** : పెద్దాపురం పట్టణ, మండల పరిధిలో స్మార్ట్ కార్డ్‌ల పంపిణీ వేగవంతంగా నిర్వహించడం జరుగుతుందని, తహశీల్దార్ సిహెచ్.వెంకటలక్ష్మీ తెలిపారు. ఆమె తెలుపుతూ పెద్దాపురం పట్టణ పరిధిలో 17, రూరల్ మండలంలో 23 గ్రామాలకు గాను 37 రేషన్ డిపోలు ఉన్నాయని, ఆయా రేషన్ డిపోల పరిధిలో ఆయా వీఆర్వోలు, రేషన్ డీలర్ల ఆధ్వర్యంలో స్మార్ట్ రేషన్ కార్డుల పంపిణీ వేగవంతంగా జరుగుతుందని, ఇప్పటివరకు 30శాతం పంపిణీ చేయడం జరిగిందని, త్వరలో వందశాతం స్మార్ట్ రేషన్ కార్డుల పంపిణి నిర్వహించే విధంగా ఆదేశాలు ఇచ్చినట్లు తహశీల్దార్ వెంకటలక్ష్మీ తెలిపారు.

# కూటమి ప్రభుత్వంతోనే అన్నదాతలకు మేలు

- ఘనంగా కోలంక సహకార సంఘం కమిటీ ప్రమాణ స్వీకారం
- ముఖ్యఅతిథిగా పాల్గొన్న మంత్రి వాసంశెట్టి సుభాష్



**కాజులూరు, మేజర్ న్యూస్ :** ప్రాథమిక వ్యవసాయ సహకార పరపతి సంఘం(పిఏసిఎస్) ల ద్వారా అన్నదాతలకు మేలు జరుగుతుందని రాష్ట్ర కార్మిక శాఖ మంత్రి వాసంశెట్టి సుభాష్ పేర్కొన్నారు. శనివారం కోలంక సహకార పరపతి సంఘంకు నియమితులైన నూతన పాలక వర్గ సభ్యుల ప్రమాణ స్వీకార మహోత్సవ (త్రీ మెన్ కమిటీ) కార్యక్రమంలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. చైర్ పర్సన్ గా బొండా వెంకట నరసింహ నాయుడు, సభ్యులుగా గుబ్బల కృష్ణమూర్తి, మేడిశెట్టి వెంకటేశ్వర్లు ప్రమాణ స్వీకారం చేశారు. ఈ సందర్భంగా మంత్రి సుభాష్ మాట్లాడుతూ గత ప్రభుత్వ హయాంలో పి ఎ సి ఎస్ ల పనితీరు రైతులకు అందుబాటులో లేకుండా పోయాయన్నారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక అన్ని వ్యవస్థలకు పునర్జీవం తీసుకొచ్చి పూర్తిస్థాయిలో బలోపేతం చేస్తున్నామన్నారు. రైతు సంక్షేమమే ధ్యేయంగా కూటమి ప్రభుత్వం ఈ ఏడాది బడ్జెట్లో వ్యవసాయ రంగానికి రూ. 48వేల 402 కోట్లు కేటాయించి రైతులకు అండగా నిలిచిందన్నారు. రైతుల సంక్షేమం, వారి ఆర్థిక పరిపుష్టికి సహకార సంఘాలు దోహదపడతాయన్నారు.

దేశానికి వెన్నెముక అయిన రైతాంగాన్ని అన్ని విధాల ఆదుకునేందుకు ప్రభుత్వం చిత్తశుద్ధితో ఉందన్నారు. ప్రభుత్వం ఏర్పడిన ఏడాది కాలంలోనే 90 శాతం మేర హామీలను నెరవేర్చామని, పిఏసిఎస్ ల మెరుగైన పనితీరుతో అన్నదాతలకు పూర్తిస్థాయిలో న్యాయం జరుగుతుందని ఆకాంక్షించారు. ఈ సందర్భంగా నూతన కార్యవర్గాన్ని మంత్రి సుభాష్ ప్రత్యేకంగా అభినందించారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్సీ పేరాబత్తుల రాజశేఖర్, డిసిసిబి చైర్మన్ తుమ్మల బాబు, మాజీ మంత్రి చిక్కాల రామచంద్రరావు, కూటమి పార్టీ సీనియర్ నాయకులు వాసంశెట్టి సత్యం, జనసేన ఇంచార్జ్ పోలిశెట్టి చంద్రశేఖర్, పలువురు కూటమి పార్టీ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొని అభినందనలు తెలియజేశారు.

# అతి త్వరలోనే ఏపీకి నేషనల్ స్కూల్ ఆఫ్ డ్రామా.. సూత్రప్రాయంగా అంగీకరించిన కేంద్రం



- రాష్ట్ర పర్యాటక, సాంస్కృతిక, సినిమాటోగ్రఫీ మంత్రి కందుల దుర్గేష్

**పెరవలి, మేజర్ న్యూస్ :** ప్రతిభ కల కళాకారులను కూటమి ప్రభుత్వం ప్రోత్సహిస్తుందని మంత్రి కందుల దుర్గేష్ అన్నారు. శనివారం సీనియర్ రాజకీయ నాయకులు హరిరామ జోగయ్య నేతృత్వంలో జాతీయ తెలుగు సారస్వత మండల పరిషత్ ఆధ్వర్యంలో పాలకొల్లులో జరుగుతున్న 4వ లఘు చిత్రాల పోటీల్లో మంత్రి కందుల దుర్గేష్ ముఖ్య అతిథిగా పాల్గొని అవార్డులు ప్రదానం చేశారు.ఈ సందర్భంగా జీవిత సాఫల్య పురస్కారాన్ని పొందిన డైరెక్టర్ బి.గోపాల్, హాస్యభరిత చిత్రాలు నిర్మించిన దర్శకులు రేలంగి నరసింహారావును, అవార్డులు పొందిన పలువురిని మంత్రి దుర్గేష్ ప్రత్యేకంగా అభినందించారు. లఘు చలన చిత్ర పోటీలు మంచి ప్రక్రియగా మంత్రి దుర్గేష్ అభివర్ణించారు. సామాజిక దృక్పథంతో తీసిన లఘుచిత్రాలను మంత్రి దుర్గేష్ ప్రశంసించారు. జాతీయ తెలుగు సారస్వత మండల పరిషత్ సృజనాత్మక కలిగిన వారిని ప్రోత్సహించడం గొప్ప విషయం అన్నారు. అలాంటి అవకాశాలను అందిపుచ్చుకొని ఈ రంగంలో ఔత్సాహికులు మరింత మంది రావాల్సిన అవసరం ఉందన్నారు.నాటి తరం సినిమాలు, నేటి తరం సినిమాల నిర్మాణ విషయంలో సృజనాత్మకతకు పెద్దపీట వేస్తూ విజయం సాధిస్తున్న తీరును వివరించారు. క్షేత్రస్థాయి ప్రతిభను ఒడిసిపట్టుకొని విశ్వవ్యాప్తం చేయాలన్న నిర్వాహకుల ప్రయత్నానికి సీఎం చంద్రబాబునాయుడు, డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ ల నేతృత్వంలోని కూటమి ప్రభుత్వం అండగా ఉంటుందని హామీ ఇచ్చారు. ఈ సందర్భంగా నాటకానికి చావు లేదని ఘంటాపథంగా ఉద్ఘాటించారు. కురుక్షేత్ర నాటకం మాదిరి పద్యనాటకానికి అసలు చావే లేదన్నారు.ఈ సందర్భంగా మంత్రి కందుల దుర్గేష్ మాట్లాడుతూ కల్చరల్ అసోసియేషన్, కల్చరల్ ఆర్ట్స్ అని ఆంగ్లనామ ధ్యేయాలతో ఉండే పేర్లు కాకుండా స్వచ్ఛమైన తెలుగు పేరుతో ఉండే జాతీయ తెలుగు సారస్వత మండల పరిషత్ పేరు వింటే మనసు పులకరిస్తుందని అన్నారు. తెలుగు భాషపై మక్కువ ఉన్న వ్యక్తిగా ఈ పేరును పెట్టినందుకు అభినందిస్తున్నానన్నారు. కళలకు కాణాచి రాజమహేంద్రవరం అని చెబుతూ కళారూపాలు, సాంస్కృతిక కార్యక్రమాలు, ప్రదర్శనలను,రాష్ట్ర కళా,సాంస్కృతిక వైభవాన్ని ప్రపంచానికి చాటి చెప్పాలనిమంత్రి కందుల దుర్గేష్ పిలుపునిచ్చారు.అతి త్వరలోనే నంది అవార్డులు ఇచ్చేందుకు సీఎం చంద్రబాబునాయుడు గ్రీన్ సిగ్నల్ ఇచ్చినట్లు మంత్రి దుర్గేష్ తెలిపారు. నవంబర్లో నంది నాటకోత్సవాలను రాజమహేంద్రవరంలో నిర్వహించనున్నామన్నారు. ఇటీవల న్యూఢిల్లీలో కేంద్ర సాంస్కృతిక, పర్యాటక మంత్రి గజేంద్ర సింగ్ షెకావత్‌ని కలిసి నేషనల్ స్కూల్ ఆఫ్ డ్రామా బ్రాంచ్ ను ఏపీకి ఇవ్వాలని కోరానన్నారు. ఇందుకు ఆయన సూత్రప్రాయంగా అంగీకరించినట్లు మంత్రి దుర్గేష్ స్పష్టం చేశారు. అతి అతి త్వరలోనే ఏపీకి నేషనల్ స్కూల్ ఆఫ్ డ్రామాను తీసుకొచ్చి తీరుతామని ఘంటాపథంగా తెలిపారు. తద్వారా నాటక రంగంలోని ఔత్సాహిక కళాకరులకు ప్రోత్సాహం లభిస్తుందన్నారు.తెలుగు ఫిల్మ్ ఇండస్ట్రీ ఏపీకి రావాల్సిన అవసరాన్ని, సినిమా పరిశ్రమ పరిణామక్రమాన్ని మంత్రి దుర్గేష్ వివరించారు. ఫిల్మ్ ఇన్ స్టిట్యూట్ పెట్టాలన్న హరిరామ జోగయ్య చిరకాల వాంఛను పరిగణలోకి తీసుకొని సాధ్యాసాధ్యాలను పరిశీలించి నెరవేర్చేందుకు కృషి చేస్తామన్నారు. ఇందుకు కావాల్సిన ప్రభుత్వ సహకారాన్ని అందించేందుకు తాము చర్యలు తీసుకుంటామన్నారు. తెలుగు సినిమా పరిశ్రమకు వచ్చే ఆదాయంలో 60 శాతం ఏపీ నుండే వెళ్తుందన్నారు. 40 శాతం మాత్రమే తెలంగాణ నుండి వెళ్తుందని పేర్కొన్నారు. ఎక్కువశాతం షూటింగ్‌లు ఏపీలోనే జరుగుతున్నాయన్నారు. అద్భుత ప్రకృతి సౌందర్య ప్రాంతంగా ఉన్న గోదావరిలో వేలాదిగా సినిమా షూటింగ్ లు జరిగాయని తెలిపారు. ఎంతో మంది దర్శకులు గోదావరి పరివాహక ప్రాంతాన్ని సెల్యూలాయిడ్ మీదికి తీసుకువచ్చి మరింత ప్రాచుర్యం కల్పించడం ఆనందంగా ఉందన్నారు.లఘు చిత్రాల్లో ప్రదర్శించిన కందుకూరి వీరేశలింగం రచించిన తెలుగు తొలి నవల రాజశేఖర చరిత్ర గురించి చెబుతూ ఆయన రాజమహేంద్రవరం వ్యక్తి అని మనవాడు, మావాడు అని పేర్కొన్నారు. రాజశేఖర చరిత్ర వంటి అద్భుత నాటక ప్రక్రియకి బీజం వేసిన వ్యక్తి గనుకే ప్రతి ఏటా ఏప్రిల్ 16న తెలుగు నాటక రంగ దినోత్సవాన్ని ఆయన పేరుతో ఏపీ రాష్ట్ర ప్రభుత్వం నిర్వహించడమే గాక అనేక మంది ప్రతిభ గల కళాకారులకు పురస్కారాలు అందిస్తున్న విషయాన్ని గుర్తుచేశారు. ఈ కార్యక్రమానికి సభాధ్యక్షులుగా వ్యవహరించిన మంత్రి నిమ్మల రామానాయుడును నిత్య కృషీవలుడు అని మంత్రి దుర్గేష్ అభివర్ణించారు. తాను మంత్రిగా ఉన్నానంటే అందుకు కారణం జనసేనాని పవన్ కళ్యాణ్ అని అన్నారు. ఈ కార్యక్రమంలో సభాధ్యక్షులుగా రాష్ట్ర జలవనరుల అభివృద్ధి శాఖ మంత్రి డా. నిమ్మల రామానాయుడు, న్యాయ నిర్ణేతలుగా ప్రముఖ దర్శకులు రేలంగి నరసింహారావు, వీరశంకర్, విఎన్ ఆదిత్య, బీవీఎస్ రవి, సినీ గేయ రచయిత సిరాశ్రీ, ముఖ్య సమన్వయకర్తగా రాజా వన్నెంరెడ్డి, కార్యనిర్వాహక అధ్యక్షులుగా డాక్టర్ కేసిరాజు రాంప్రసాద్ వ్యవహరించారు. కార్యక్రమంలో పలువురు ప్రజాప్రతినిధులతో పాటు తుమ్మలపల్లి రామసత్యనారాయణ, రాజేంద్రకుమార్, భవనం చినబాబు, ముత్యాల శ్రీనివాస్, వర్మ, శ్రీనివాస్, సినీ పాటల రచయిత అనంత శ్రీరామ్ తదితరులు పాల్గొన్నారు.

## సత్యం వాసంశెట్టి ఫౌండేషన్ ఆధ్వర్యంలో మజ్జిగ, వాటర్ ప్యాకెట్లు పంపిణీ





**ద్రాక్షారామం, మేజర్ న్యూస్ :** గణపతి నవరాత్రులు పండుగను విజయవంతంగా నిర్వహించి కోటిపల్లి రేవులో నిమజ్జనం చేసే కార్యక్రమంలో పాల్గొన్న భక్తులుకు సత్యం వాసంశెట్టి ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఉచితంగా మజ్జిగ, వాటర్ ప్యాకెట్‌లు పంపిణీ చేశారు. ఈ పంపిణీ కార్యక్రమాన్ని ఫౌండేషన్ చైర్మన్, కూటమి పార్టీ సీనియర్ నాయకులు వాసంశెట్టి సత్యం కూటమి నాయకులు సమక్షంలో ప్రారంభించారు. నిమజ్జనానికి విచ్చేసిన భక్తులు ఎండ వేడిమి నుంచి ఉపశమము కలిగేందుకు ఈ ఏర్పాట్లు చేశారు. భక్తిశ్రద్ధల మధ్య ఆ విఘ్నేశ్వరుని నిమజ్జనం అంతా సవ్యంగా జరగాలని అయన కోరుకున్నారు. ఎలాంటి ప్రమాదాలు జరగకుండా ముందస్తు చర్యలుగా పోలీస్, రెవెన్యూ అధికారులు చర్యలు తీసుకోవడం అభినందనీయమని ఈ సందర్భంగా సత్యం అన్నారు. ఈ కార్యక్రమంలో పలువురు కూటమి పార్టీ నాయకులు, గ్రామ పెద్దలు పాల్గొన్నారు.


## సర్వేల ఒత్తిడి తగ్గించాలని సచివాలయ సిబ్బంది వినతి



**పెద్దాపురం, మేజర్‌న్యూస్ :** పెద్దాపురం పురపాలక సంఘ పరిధిలోని వార్డు సచివాలయాలలో రాష్ట్ర ప్రభుత్వం పరిపాలనలో భాగంగా సచివాలయాల ఉద్యోగులలో వివిధ సర్వేల పేరుతో పని ఒత్తిడికి గురవుతున్నామని సర్వేల ఒత్తిడి తగ్గించాలని కోరుతూ శనివారం పెద్దాపురం మున్సిపాల్టీ పరిధిలోని సచివాలయాల సిబ్బంది మున్సిపల్ మేనేజర్ యు.జ్యోతిరాణికు వినతిపత్రం అందజేశారు. వినతిపత్రం అందజేసినవారిలో టి.సత్యప్రసాద్, ఎస్.కనపరెడ్డి, ఐ.బాలాజి, జి.వీరవెంకట రమణ, వి.శారద, వై.భావన దీప్తి, పి.పోలరాజు, ఎ.సురేష్, డి.వెంకటనారాయణమూర్తి, కె.రామారావు, ఎ.సురేష్, డి.ఏడుకొండలు, ఎ.రవికిరణ్, వి.పద్మశ్రీ, కుమార్, పలువురు సచివాలయాల సిబ్బంది పాల్గొన్నారు.

## సంపర ఎంప్లాయిస్ అసోసియేషన్ సభ్యులను అభినందించిన జిల్లా కలెక్టర్ షణ్మోహన్

- కిడ్నీ బాధితునికి రూ.1,61,162 ఆర్థిక సాయం అందించిన సంపర ఎంప్లాయిస్ అసోసియేషన్ సభ్యులు



**కాకినాడ, మేజర్ న్యూస్ :** పెదపూడి మండలం సంపర గ్రామానికి చెందిన చల్లపల్లి నాగేశ్వరరావు హైదరాబాదు వలస వెళ్లి అపార్ట్మెంట్ వాచ్‌మేన్‌గా పని చేసుకుంటున్నాడు. అతని కుమారుడు చల్లపల్లి సతీష్ 20 సంవత్సరాల వయసులోనే రెండు కిడ్నీలు పాడై వారానికి మూడుసార్లు డయాలసిస్ చేయించుకుంటూ ఆర్థికంగా సతమతపడుతున్నాడు. ఈ నేపథ్యంలో చల్లపల్లి నాగేశ్వరరావు తన కుమారుడు చల్లపల్లి సతీష్ దయనియ పరిస్థితిని తెలుసుక్న సంపర ఎంప్లాయిస్ అసోసియేషన్ సభ్యులు అతని వైద్యం నిమిత్తం రూ.1,61,162 సేకరించారు. ఈ సోమ్మును శనివారం కాకినాడ కలెక్టరేట్‌లో జిల్లా కలెక్టర్ షణ్మోహన్ చేతులు మీదుగా చల్లపల్లి సతీష్ తండ్రి చల్లపల్లి నాగేశ్వరరావుకు అందజేశారు. కిడ్నీ బాధితునికి ఆర్థిక సహాయం అందించిన సంపర ఎంప్లాయిస్ అసోసియేషన్ సభ్యులు దాతృత్వానికి జిల్లా కలెక్టర్ షణ్మోహన్ ప్రత్యేకంగా అభినందించారు. సంపర ఎంప్లాయిస్ అసోసియేషన్ సభ్యులు ఆధ్వర్యంలో చేపట్టిన స్వచ్ఛంద, సామాజిక కార్యక్రమాలను పరిశీలించి జిల్లా కలెక్టర్ అభినందనలు తెలియజేశారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ షణ్మోహన్ సతీష్‌కు రూ.10వేల నగదును అందజేసి కిడ్నీ సమస్యతో బాధపడుతున్న సతీష్ ఆరోగ్యం తొందరగా కుదుటపడాలని ఆకాంక్షించారు. కార్యక్రమంలో సంపర ఎంప్లాయీస్ అసోసియేషన్ ఫౌండర్, చైర్మన్, ఉపాధ్యాయులు వడ్డి వెంకటేశ్వర్లు, సభ్యుడు మల్లిపూడి శివప్రసాద్, వాడపర్తి తాతీలు, కుందూరి వెంకట సుబ్బారావు కొమ్మన శ్రీనివాసరావు, యానాల మౌళి తదితరులు పాల్గొన్నారు.